Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Catering హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
All Function Catering (Veg) Order Taken
Ph: 8985488221, 9494322601
పెద్దగదిలి, సింహగిరి కాలనీ, విశాఖపట్నం
ప్రొప్రైటర్
సంతోష్‌కుమార్ గారు

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 155 విశాఖపట్నం, 29 మార్చి 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఏపీలో టీడీపీ, జనసేనలతో బీజేపీ కలవడానికి కారణం ఇదే



ఏపీలో వైసీపీ విధ్వంసకర పాలన కొనసాగుతోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ పురందేశ్వరి విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల శ్రేయస్సు కోసం వైసీపీ పాలనకు చరమగీతం పలకాలని అన్నారు. వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలికేందుకే టీడీపీ, జనసేనలతో బీజేపీ కలిసిందని చెప్పారు. పొత్తులో ఉన్న ఈ మూడు పార్టీలు వేరైనా అజెండా మాత్రం ఒకటేనని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన వైసీపీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెపుతారని జోస్యం చెప్పారు. తణుకులో బీజేపీ నేతలతో పురందేశ్వరి భేటీ అయిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

కేంద్రంలో ప్రధాని మోదీ సుపరిపాలన అందిస్తున్నారని పురందేశ్వరి కొనియాడారు. అవినీతి రహిత పాలనను అందిస్తున్నారని చెప్పారు. పేదవాడి జీవితానికి మోదీ భరోసా కల్పించారని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామాలయ నిర్మాణం వంటి ఎన్నో గొప్ప పనులు చేశారని చెప్పారు. మోదీ పాలనలో దేశంలో పేదరికం తగ్గుతోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల కూటమి విజయం సాధించి రాష్ట్ర అభివృద్ధికి పునాది వేస్తామని చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో రెండు చోట్లా ఎన్డీయే ప్రభుత్వాలే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## ఈ 7 ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా?

**రాప్తాడు:** వైకాపా ప్రభుత్వం పని అయిపోయిందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ఎన్డీయే కూటమికి మద్దతివ్వాలని కోరారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. 90 శాతం హామీలు నెరవేర్చాననని చెబుతున్న జగన్ తన 7 ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ప్రత్యేకహోదా, సీపీఎస్ రద్దు, మద్య నిషేధం, ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, కరెంటు ఛార్జీల తగ్గింపు, పోలవరం పూర్తి తదితర హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొచ్చే బాధ్యత తమదని చెప్పారు. సీమను తాము హార్టికల్చర్ హబ్‌గా చేస్తే రాజకీయ హత్యలతో సైకో రాజ్యంగా జగన్ మార్చారని మండిపడ్డారు.

"రాష్ట్ర భవిష్యత్ కోసం మూడు పార్టీలు



కలిశాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు మాకు మద్దతివ్వండి. అక్రమ కేసులు, బెదిరింపులకు ఎవరూ భయపడొద్దు. గత ఎన్నికల్లో రాయలసీమలోని 52 సీట్లలో 49 చోట్ల వైకాపాను గెలిపిస్తే ఏం ఒరగబెట్టారు? ఈసారి 52 చోట్లా కూటమి అభ్యర్థులను గెలిపించాలి. తన చర్యలతో రాష్ట్రాన్ని జగన్ లూటీ చేశారు. అసమర్థుడు, అవినీతిపరుడిని ఇంటికి పంపాలి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. విద్యుత్ ఛార్జీలు, మద్యం ధరలను అమాంతం పెంచేశారు. నాసిరకం మద్యంతో అనారోగ్యం పాలయ్యే పరిస్థితి తీసుకొచ్చారు. ఆఖరికి ఇసుకపైనా దోపిడీ చేశారు. భవన నిర్మాణ కార్మికులను నాశనం చేశారు. ఇసుక దొరక్క భవన నిర్మాణ రంగం కుదేలైంది. నిరుద్యోగులను నిలువునా ముంచేశారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా మోసం చేశారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తా అన్నారు. తెచ్చారా? మద్యపాన నిషేధం చేయకపోతే 2024 ఎన్నికల్లో ఓట్లు అడగను అన్నారు. చేశారా? సీపీఎస్ రద్దు చేశారా? ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఇచ్చారా? పోలవరం పూర్తి చేశారా?" అని చంద్రబాబు నిలదీశారు.

## రాజకీయ ఒత్తిళ్లతో న్యాయవ్యవస్థకు ముప్పు

దిల్లీ: దేశంలో న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు కొన్ని స్వార్థమూకలు ఒత్తిడి వ్యూహాలను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ప్రముఖ న్యాయవాదులు హరీశ్ సాల్వే, పింకీ ఆనంద్ సహా 600 మందికి పైగా లాయర్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది.



"పొలిటికల్ అజెండాతో స్వార్థ ప్రయోజనాలను ఆశించే కొన్ని గ్రూప్‌లు న్యాయవ్యవస్థపై ఒత్తిడి

(మిగతా 2లో)

## అమరావతి కోసం రైతులు త్యాగం చేశారు: మాజీ సీజేఐ జస్టిస్ ఎన్‌వీ రమణ

విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న సుప్రీంకోర్టు మాజీ సీజేఐ జస్టిస్ ఎన్‌వీ రమణకు విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, అమరావతి రైతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ సీజేఐకు అమరావతి రైతులు, మహిళలు వినతిపత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా జస్టిస్ ఎన్‌వీ రమణ



మాట్లాడుతూ అమరావతి మహిళా రైతులు తమ కష్టాలు చెప్పారని, ప్రస్తుత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 1563 రోజుల నుంచి ఉద్యమం చేస్తున్నట్లు రైతులు తనతో చెప్పారని ఆయన అన్నారు. రాజధాని కోసం రైతులు త్యాగం చేశారని తెలిపారు. తాను కూడా రాజధాని అమరావతి శంకుస్థాపనకు వచ్చానని గుర్తు చేశారు. రైతుకు భూమికి ఉన్న సంబంధం తల్లి, బిడ్డకు ఉన్న సంబంధం

(మిగతా 2లో)

## సీఎం రమేష్ సభను జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ ఈ నెల 29 ఉదయం అనకాపల్లికి విచ్చేయుచున్నారని, ఈ సందర్భంగా బైపాస్ పూడిమడక రోడ్డు జంక్షన్ సమీపంలో ఉన్న జే ఎం జే స్కూల్ ఎదురుగా ఉన్న స్థలములో ఉదయం 11 గంటలకు జరుగు బహిరంగ సభకు అనకాపల్లి పార్లమెంటు అన్ని నియోజకవర్గాల నుండి తెలుగుదేశం, జనసేన అభ్యర్థులు మరియు నియోజకవర్గ ఇన్చార్జీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, జనసేన అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు. మొట్టమొదటిసారిగా ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అనకాపల్లికి విచ్చేస్తున్నారని విశాఖ విమానాశ్రయం నుండి బయలుదేరి ఉదయం 9:30 గంటలకు లంకెలపాలెం చేరుకుంటారని అక్కడనుండి కారులో కాన్వాయిగా బయలుదేరి 9 45 నిమిషాలకు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానానికి చేరుకుంటారని అమ్మవారి దర్శనం అనంతరం 10:30 గంటలకు వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారు దర్శించుకున్న తరువాత 11 గంటలకు నాగులపల్లి

(మిగతా 2లో)

## వేతనాలపై ఆందోళన తీవ్రతరం చేస్తాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయి ఉత్పత్తి తీయకుండా ప్లాంట్ ను ఆర్థికంగా దెబ్బతీస్తోంది, అదేవిధంగా జిందాల్ వస్తే ఉత్పత్తి పెరుగుతుందని ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని లాభాలు వస్తాయని, నూతన వేతనాలు చెల్లిస్తామని చెప్పిన యాజమాన్యం ప్రస్తుతం కార్మికులకు ఇస్తున్న వేతనాలు కూడా చెల్లించలేమని చెప్పడం అత్యంత దుర్మార్గం దీన్ని స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తీవ్రంగా పరిగణిస్తోంది, ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి యాజమాన్యాన్ని హెచ్చరించారు. నేడు స్టీల్ సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశం స్టీల్ ప్లాంట్ లో సి ఎం ఎస్ వద్ద నిర్వహించారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి యు రామస్వామి మాట్లాడుతూ నేడు స్టీల్ ప్లాంట్ కి వస్తున్న ముడి సరుకు తో వచ్చే ఉత్పత్తిని కార్మికులు పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారని, దీనికి ప్రత్యక్ష ఉదాహరణే డబ్ల్యు ఆర్ ఎం-2 కి యాజమాన్య ప్రశంసలే ప్రత్యక్ష నిదర్శనమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి వరకు ఉన్నత యాజమాన్యం చెబుతున్న విధంగా సంపద సమకూరితే కార్మికులకు నూతన వేతనాలు అమలు చేస్తామని చేసిన వాగ్దానాలు పచ్చి అబద్ధాలుగా కార్మికులు భావిస్తున్నారని ఆయన అన్నారు. ఇదే సమయంలో ఉన్నత యాజమాన్యం పూర్తిస్థాయి ఉత్పత్తి ఉత్పాదకతలపై దృష్టి సారించకుండా కార్మికులను భయాందోళన గురిచేస్తూ కార్మికులలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని ఆయన వివరించారు. కనుక యాజమాన్యం ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరాజు మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాల కోసం స్టీల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్స్ నిర్వహణలో గుర్తింపు యూనియన్ నాయకత్వం అవినీతిలో కూరుకుపోయిందంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొని, యూనియన్లపై కార్మికులకు నమ్మకం పోయేలాగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై తగు విచారణ జరిపి కార్మికులకు విశ్వాసం కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.


ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, పుల్లారావు, నీలకంఠం, కృష్ణమూర్తి, సత్యనారాయణ, మొహిద్దీన్, రమేష్, రమణ, కె ఆర్ కె రాజు, వి.ప్రసాద్, శ్రీనివాస్, వి డి వి.పూర్ణచంద్రరావు, అరుణ్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## నంద్యాలలో వైఎస్ జగన్ బహిరంగ సభ



సీఎం జగన్ బస్సుయాత్ర రెండోరోజు కొనసాగింది. ఉదయం ఎర్రగుంట్లలో ప్రారంభం అయిన మేమంతా సిద్ధం రెండో రోజు బస్ యాత్ర దీబగుంట్లలోని నూనెపల్లి క్రాస్ దగ్గర భోజన విరామం తీసుకున్నారు. ఇక్కడ నుంచి బయలుదేరి నంద్యాల ప్రభు ప్రభుత్వ డిగ్రీ

(మిగతా 2లో)




తెలుగా మజాకా.. ? 😜

## అచ్చెన్నాయుడికి ఎన్నికల వేళ హైకోర్టులో భారీ ఊరట

ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. గతంలో ఏపీ సీఐడీ నమోదు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ స్కాం కేసులో తనపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల్లో స్వేచ్ఛగా పని చేసుకునేందుకు ఆయనకు అవకాశం లభించింది.

సీఐడీ నమోదు చేసిన స్కిల్ కేసులో తనను అరెస్టు చేయొచ్చనే ఉద్దేశంతో అచ్చెన్నాయుడు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఇరు



పక్షాల వాదనలు విన్న తర్వాత ఇవాళ కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో అచ్చెన్నాయుడుపై ఎలాంటి దూకుడు చర్యలొద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో అదనపు సమాచారం సమర్పించేందుకు సీఐడీ ఏప్రిల్ 2 వరకూ గడువు కోరడంతో అప్పటివరకూ ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది.

స్కిల్ కేసులో ఇప్పటికే చంద్రబాబుతో పాటు పలువురు అరెస్టు అయ్యారు. అనంతరం హైకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది. సెక్షన్ 17ఏ చెల్లుబాటుపై సుప్రీంకోర్టులో తీర్పు కూడా పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో స్కిల్ కేసులో తదుపరి చర్యల విషయంలో న్యాయ స్థానాలు కూడా ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే స్కిల్ కేసులో చంద్రబాబు సహా ఇతర నిందితులకూ బెయిల్స్ లభించాయి. ఇప్పుడు అచ్చెన్నాయుడికీ ఎన్నికల వేళ ముందస్తు బెయిల్ లభిస్తే పూర్తిగా ఊరట లభించినట్లే భావించవచ్చు.

విలేఖరులు కావలెను
విశాఖపట్నం నుండి 33 ఏళ్లుగా
ప్రచురితమవుతున్న ఒక తెలుగు
దినపత్రికకు కాంట్రాక్టు పద్ధతిపై
విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం,
తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని
పట్టణములలోను కష్టపడి, సొంతంగా వార్తలు,
విశ్లేషణలు,వాయగలిగిన వారు
మీ బయోడేటాను
7013785256కు పంపగలరు.

(మొదటి పేజీ తరువాయిలు)

## రాజకీయ ఒత్తిళ్లతో న్యాయవ్యవస్థకు ముప్పు

తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. "న్యాయపరమైన ప్రక్రియలను ప్రభావితం చేసి, కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నాయి. ఇందుకోసం వారు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గించేందుకు న్యాయస్థానాల కీలక తీర్పులపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈ మధ్య కొందరు న్యాయవాదులు పగలు రాజకీయ నాయకులను సమర్థించడం, రాత్రి మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేయడం వంటి అంశాలు బాధాకరం" అని లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు.

"రాజకీయ నాయకులు కొందరిపై అవినీతి ఆరోపణలు చేయడం ఆ తర్వాత వారినే కోర్టుల్లో సమర్థించడం వింతగా ఉంది. కోర్టు నిర్ణయాలు తమకు అనుకూలంగా రాకపోతే వెంటనే బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ న్యాయమూర్తులపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యక్తిగత, రాజకీయ కారణాలతో కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఇలాంటి వాటిపై మౌనంగా ఉంటే.. హాని చేయాలనుకునే వారికి మరింత బలం ఇచ్చినట్లే. న్యాయస్థానాల కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును కోరుతున్నాం" అని న్యాయవాదులు తమ లేఖలో కోరారు.

### అమరావతి కోసం రైతులు త్యాగం చేశారు: మాజీ సీజేఐ జస్టిస్ ఎన్‌వీ రమణ

లాంటిదన్నారు. రైతు భూమి కోల్పోవడం సామాన్య విషయం కాదని పేర్కొన్నారు.

ఐదేళ్లుగా రైతులు భూములు ఇచ్చి నేరస్థుల్లా న్యాయస్థానంలో నిలబడి అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని అన్నదాతలకు న్యాయం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వాళ్లకు న్యాయవ్యవస్థ కూడా తోడుగా ఉంటుందని విశ్వసిస్తున్నానన్నారు. ఆలస్యం అయినప్పటికీ తప్పక న్యాయం జరుగుతుందని, వారి ఉద్యమం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు జస్టిస్ ఎన్వీ రమణ చెప్పుకొచ్చారు.

### సీఎం రమేష్ సభను జయప్రదం చేయండి

రోడ్డులో ఉన్న జే యం జే స్కూలు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో బహిరంగసభ స్థలమునకు చేరుకుంటారని నాగ జగదీష్ రమేష్ బాబు పరమేశ్వరరావు తెలియజేశారు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

### నంద్యాలలో వైఎస్ జగన్ బహిరంగ సభ

కాలేజ్ మైదానంలో మేమంతా సిద్ధం సభలో పాల్గొన్నారు జగన్. తలరాతలను మార్చే ఎన్నిక ఇది. అందరూ కలసి కట్టుగా కూర్చుని చర్చించుకుని ఓటు వేయాలని జగన్ పిలుపునిచ్చారు. ఎర్రగుంట్లలో ప్రజలతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మలేరియా ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించాలి

**పార్వతీపురం,సాలూరు/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించాలని ఎన్విబిడిసి రాష్ట్ర ఉప సంచాలకులు ఏ.టి. రామనాధరావు అన్నారు. ఎన్విబిడిసి రాష్ట్ర ఉప సంచాలకులు జిల్లాలో గురువారం పర్యటించారు. తోణాం, పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలు నమోదు వివరాలు, నిర్ధారణ పరీక్షలు, అందజేస్తున్న చికిత్సా వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఎమ్3, ఎమ్ఎఫ్7 ల్యాబ్ రికార్డులను నిశితంగా పరిశీలించి నివేదికలు స్పష్టంగా ఉండాలని ల్యాబ్ సిబ్బందిని ఆదేశించారు. జ్వర లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన వారికి రక్త పూతలు సేకరించాలన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఫీవర్ సర్వలెన్స్,ఫోకల్ స్ప్రేయింగ్ తదితర నివారణ చర్యలు చేపడుతున్న తీరుపై క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆరా తీశారు. మలేరియా,డెంగ్యూ నిర్ధారణ అయితే వివరాలు వెంటనే ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆ ప్రాంతంలో జ్వర నిర్ధారణ సామూహిక రక్త పరీక్షలు నిర్వహించి, దోమల వ్యాప్తి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రామనాధరావు మాట్లాడుతూ జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలలో ఎక్కువగా దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వలెన్స్ చేపట్టాలని తద్వారా మలేరియా, డెంగ్యూ జ్వరాలు త్వరితగతిన గుర్తించి, చికిత్స అందజేయడం, అదే విధంగా దోమల వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టడం తదితర కార్యచరణ ప్రణాళిక ప్రకారం చేపడుతూ ఉండాలని తద్వారా రానున్న



వర్ష రుతువులో జ్వరాలు ప్రబలకుండా అదుపులో ఉంటాయన్నారు. శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు నిర్వహించి దోమల వ్యాప్తి నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత అంశాలపై సమీక్షలు జరపాలన్నారు. డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పర్చాలన్నారు. జిల్లాలో దోమల మందు స్ప్రేయింగ్ కు ఎంపిక కాబడిన 401 గ్రామాల్లో మొదటి విడత స్ప్రేయింగ్ మే15 నుండి ప్రారంభమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, ఏఎంఓలు సూర్యనారాయణ, డి.వి.రమణ, జిల్లా విబిడి కన్సల్టెంట్ రామచంద్ర, వైద్యాధికారులు డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ సుజాత,సబ్ యూనిట్ అధికారి ఈశ్వరరావు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలట్ ప్రక్రియలో మార్పులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ పర్యాయం ఎన్నికలలో పోస్టల్ బ్యాలట్ వినియోగంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను మార్పు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వెలువడిన అభ్యంతరాలను పరిశీలనలోనికి తీసుకుని కొన్ని మార్పులు చేశారన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓటరు వెంట తీసుకు వెళ్లకుండా వెంటనే వినియోగించే విధంగా ఎన్నికల కమిషన్ నిబంధనలను రూపొందించి నట్లు తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటర్లకు తెలియజేసి దానిపై అవ గాహన కల్పించాలన్నారు. మును పటిలో పోస్టుద్వారా ఓటరుకు పంపిం చడం జరుగదని చెప్పారు. అనంతరం పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి కె.ఎస్.కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పోస్టల్, హెూమ్ ఓటింగ్ ల గూర్చి వివరించారు. సర్వీసు ఓటర్లు, ప్రత్యేక ఓటర్లు, ఎలక్షన్ విధులలో వున్న వారు మొదలైన వారందరికీ వివిధ రకాలుగా పోస్టల్ బ్యాలట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా 85 సం॥ల వయసు పైబడి అనారోగ్యంతో వున్నవారికి, 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారికి ముందుగా వారి అభ్యర్ధన మేరకు పోలింగ్ అధికారి వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేయించుకుంటారని చెప్పారు. అయితే ఒకసారి హెూమ్ ఓటింగ్‌కు ధరఖాస్తు చేసుకున్నట్లయితే ఆవిధానం ద్వారానే ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉంటుం దన్నారు. ఈ అవకాశాన్ని గూర్చి అందరికీ తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు (తెలుగుదేశం), కె.హరనాధ బాబు (ఆమ్ ఆద్మీ), పి.నాగేశ్వరరావు (బి.జె.పి), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, డి.టి. రవికుమార్, ఎస్.ఏ. తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శుక్రవారం 29-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

| | |
|---|---|
| తిథి | : బ. చవితి సా. 05.07 |
| నక్షత్రం | : విశాఖ సా. 05.56 |
| వర్జ్యం | : రా. 10.04 ల 11.43 |

## విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** 2వ రోజు విశాఖ తూర్పు నియోజకవర్గం 11వ వార్డు, ఆరిలోవ, స్వామి వివేకానంద నగర్, రాజీవ్ నగర్ మరియు వికలాంగుల కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రతి గడపకు వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ 'మరొకసారి జగనన్న ప్రభుత్వం రావాలి' అని చెప్పి తూర్పునియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఎంవీవీ సత్యనారాయణకి మరియు విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న బొత్స ఝాన్సీకి మీ మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూమును తనిఖీ చేసిన కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి ఎస్పీ కార్యాలయం పక్కన గల ఈవీఎంల స్ట్రాంగ్ రూమును తనిఖీ చేశారు. తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

శుక్రవారం 29-03-2024

## పై కోర్టు

The Upper Court

కొన్నేళ్ల క్రితం, జస్టిస్ రంగనాథ్ మిశ్రా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు, ఒడిశాలో పూరీలోగల న్యాయ కళాశాలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు. అయన కాలేజీ ఫంక్షన్‌కి వెళ్లే ముందు రోజు పూరీ జగన్నాథ ఆలయానికి వెళ్లాడు.

జగన్నాథుని దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా, సింహద్వారం దగ్గర ఎవరో "రంగనాథ్ బాబు" అని చాలాసార్లు పిలవడం విన్నారు. ఇంత పెద్ద స్వరంతో తనని ఎవరు పిలుస్తున్నారు! అది కూడా గుడి ద్వారం దగ్గర! అది తననేనా లేక ఇంకెవరినైనా పిలుస్తున్నారా అని ఆశ్చర్యపోతూ, సందిగ్ధంలో వెనక్కి తిరిగి చూడగా, కుష్టు రోగియైన ఒక బిచ్చగాడు కనిపించాడు. అతని శరీరం అంతా గాయాలు మరియు చేతులు, కాళ్ళకు కట్టులతో అతనిని పిలుస్తున్నాడు.

మీరు ఎవరు, నన్ను ఎందుకు పిలుస్తున్నారు అని జస్టిస్ మిశ్రా ప్రశ్నించారు. అప్పుడు కుష్టు రోగి అతనితో, "అయ్యా, మీరు నన్ను గుర్తుపట్టలేదా?

నేను కొన్ని సంవత్సరాల క్రితం పేరుమోసిన కులియా డాకు(బందిపోటు)ని, మీరు ఒడిషా హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు నేను మీ క్లయింట్‌ని. దోపిడీ మరియు హత్య కేసులో దిగువ కోర్టు నాకు జీవితకాల కఠిన శిక్ష విధించింది. కానీ మీరు ఒడిశా హైకోర్టులో నాకు అనుకూలంగా వాదించి, నాకు ఎలాంటి శిక్ష పడకుండా విడుదల చేయించారు. కానీ సార్ నిజానికి నేను నిందితుడిని, ఆ వ్యక్తిని హత్య చేసి డబ్బు మరియు బంగారం దోచుకెళ్లాను. అదే విధంగా ఇతర కేసుల్లో కూడా నేను ఎలాంటి శిక్ష లేకుండా విడుదలయ్యాను.

అతను కొనసాగించాడు, "సర్ నేను మానవుల కోర్టు నుండి ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛను పొందాను. కానీ సార్ నిజానికి నేను నిందితుడిని, ఆ వ్యక్తిని హత్య చేసి డబ్బు, బంగారం దోచుకెళ్లాను. అదే విధంగా ఇతర కేసుల్లో కూడా నేను ఎలాంటి శిక్ష లేకుండా విడుదలయ్యాను." అయ్యా నేను మానవుల కోర్టు ద్వారా స్వేచ్ఛ పొందాను, కానీ ఆ సర్వశక్తిమంతుడి కోర్టులో నేను తీవ్రంగా శిక్షించబడ్డాను, నా శరీరం అంతా కుష్టువ్యాధి వచ్చి, అవయవాలను కోల్పోయాను. నా బంధువులు నన్ను అసహ్యించుకుని గ్రామం నుండి వెళ్లగొట్టారు. నేను రోడ్డు మీద పాకుతూ ఆహారం కోసం అందరినీ వేడుకుంటున్నాను. గుడి ద్వారం దగ్గర అప్పుడప్పుడూ ఎవరైనా భోజనం పెడతారు, లేకుంటే నేను ఆహారం తీసుకోకుండా అలాగే ఉంటాను.

అది విన్న జస్టిస్ మిశ్రా బరువెక్కిన హృదయంతో వంద రూపాయల నోటు ఇచ్చి మౌనంగా వెళ్లిపోయారు.

లా కాలేజీ ఫంక్షన్‌లో జస్టిస్ మిశ్రా కన్నీళ్లతో ఈ వాస్తవ సంఘటనను వివరించారు. మేము మా తెలివితేటలు ఉపయోగించి, ఎవరినైనా విడిపించడానికి లేదా శిక్షించడానికి వాదిస్తాము. కానీ పైన ఇంకొక ఉన్నత న్యాయస్థానం ఉంది, అందులో తెలివితేటలు పని చేయవు, మరియు దోషులు తప్పించుకోలేరు. దోషికి శిక్ష ఖచ్చితంగా పడుతుంది.

అదే కర్మ యొక్క చట్టం (Law Of Karma).

ప్రస్తుత పరిస్థితుల్లో, మన రాష్ట్రంలో, దేశంలో, రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు అధికారం కారణంగా చట్టం నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాల వల్ల రాష్ట్రల ముఖ్యమంత్రుల మద్దతుతో, అధికార పార్టీల మద్దతుతో, తమపై ఆరోపించబడిన (తీవ్రమైన నేరారోపణలతో సహా) కేసుల నుండి అధికారం కారణంగా చట్టం నుండి, న్యాయం నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

కానీ ఏ ఒక్కరు కర్మ యొక్క చట్టం (Law Of Karma) నుండి తప్పించుకోలేరు.

# ఎన్‌డిఏకి 400 ఎంపీ సీట్లు రావడం ఖాయం



పాడేరు, (విశాఖ సమాచారమ్): రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి దేశ వ్యాప్తంగా 400 ఎంపీ సీట్లు గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం విశాఖపట్నంలో బీజేపీ కార్యాలయంలో అరకు పార్లమెంట్ కార్యకర్తల సమావేశం బీజేపీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు అరకువేలి అసెంబ్లీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు,

ఈ సమావేశంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యోదయా అట్టడుగు పేదలకు పధకాలను అందించడమే బీజేపీ ధ్యేయం అని రైతులు, మహిళలు, యువకులు వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించాలి, ప్రతీ పోలింగ్ బూత్‌లో ప్రచారం చెయ్యాలి, గరీబ్ కళ్యాణ్ యోజన, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, కిసాన్ సమ్మాన్ నిధి, స్వచ్ భారత్, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు మంజూరు వంటి పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ విజయాలు ప్రతీ ఒక్కరు కు తెలియ చెయ్యాలని తెలిపారు. రైతులకు సంబంధించిన ఫసల్ భీమా ఇన్సూరెన్స్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో రామమందిరం నిర్మాణం చేసింది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని దేశంలో శాంతి స్థాపనకు నరేంద్రమోదీ కృషి చేస్తున్నారు అని తెలిపారు, కొత్తపల్లి గీత మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తను ఎంపీ గా ఉన్నప్పుడే జాతీయ రహదారి నిర్మాణం కోసం నాటి ప్రభుత్వంకి నిధులు మంజూరు కోసం కృషి చేశానని, ప్రతీ మారుమూల గ్రామాల్లో రోడ్లు వేయడం జరిగింది అని, గిరిజన ప్రాంతాల్లో నేడు జాతీయ రహదారి, పాడేరు లో మెడికల్ కళాశాల నిర్మాణం, ఏకలవ్య పాఠశాలలు నిర్మాణం కి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది అని తెలిపారు, రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన సాగుతోందని వైసీపీ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని అన్నారు. దేశంలో ఎన్ డి ఏ బలోపేతం చేసేందుకు




ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, బీజేపీ మన్యం జిల్లా అధ్యక్షుడు డి శ్రీనివాసరావు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, బీజేపీ అరకు పార్లమెంటు ఇంచార్జీ మంతెన పరుస రామరాజు, బీజేపీ అరకు పార్లమెంటు కన్వీనర్ భారతి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాఘవేంద్రరావు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు మఠం శాంతకుమారి, బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, బీజేపీ ఓ బి సి జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షు రాలు సత్యవతి, కురుసా పార్వతమ్మ, తదితరులు హాజరయ్యారు. అత్యధిక సంఖ్యలో 7 అసెంబ్లీల నాయకులు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన జివిఎంసి లైఫ్ గార్డులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో జోన్-6 యారాడ సముద్ర ప్రాంతములో మహిళ ఆత్మహత్యాయత్నాన్ని జివిఎంసి లైఫ్‌గార్డులు అడ్డుకుని, ప్రాణాలను కాపాడారని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పత్రికాప్రకటన ద్వారా తెలిపారు. శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన తేజు (24) కుటుంబ సమస్యల కారణంగా గురువారం ఉదయం యారాడ బీచ్ ప్రాంతములో ఆత్మహత్యకు ప్రయత్నించగా జివిఎంసి లైఫ్‌గార్డులు కె.లోవరాజు, కె.వెంకటేష్, సి.హెచ్.శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకొని ప్రాణాలు కాపాడి, ఆమెకు కౌన్సెలింగ్ చేసి సంబంధిత పోలీసులకు అప్పగించారని కమీషనర్ తెలిపారు.

విశాఖపట్నం బీచ్‌లలో ప్రమాదవశాత్తు సముద్రంలోకి ప్రవేశించి ప్రమాదాలను ఎదుర్కొనే పర్యాటకులు, యాత్రికులను జివిఎంసి లైఫ్‌గార్డులు నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా ఒంటరిగా బీచ్‌లకు వెళ్లే వారిపై ప్రత్యేక నిఘా తో సముద్రంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడుతున్నారని కమిషనర్ పేర్కొనారు. ప్రమాదాలు, ఆత్మహత్యా ప్రయత్నాలను నివారించి బాధ్యతాయుతంగా బీచ్ అందాలను ఆస్వాదించాలని ప్రజలను కోరారు.

## రాజ్యసభ సభ్యులు అరుణ్ సింగ్‌ను కలిసిన బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ నార్త్, ఎన్డిఏ కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజును గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, హెడ్ క్వార్టర్ ఇన్చార్జి అరుణ్ సింగ్‌ను విష్ణుకుమార్ రాజు కలిశారు. విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పాట్నూరు వెంకట కృష్ణారావు, కిసాన్ మోర్చ సోషల్ మీడియా కన్వీనర్ యో లూరు ధర్మవతి, ఉపాధ్యక్షులు అనిల్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంయుక్తంగా నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో ఆకస్మిక తనిఖీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు నర్సీపట్నం మండలం, గబ్బడ ఎంపీయూపీ స్కూల్ పోలింగ్ స్టేషన్, ఏజెన్సీ లక్ష్మీపురం, మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి మౌలిక వసతులు, భద్రత ఏర్పాట్లు గూర్చి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

గొలుగొండ మండలం, ఎర్రన్నపాలెం పోలీస్ చెక్ పోస్ట్ ను, కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏజెన్సీ లక్ష్మీపురం పోలీస్ చెక్ పోస్ట్ ను, గొలుగొండ గ్రామం వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ ను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి , జిల్లా ఎస్పి కె.వి.మురళీకృష్ణ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, అప్రమత్తంగా ఉండాలని, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, మద్యం, నాటు సారా, గంజాయి అక్రమ రవాణా అరికట్టాలని, నగదు, బంగారం, వెండి ఇతర విలువైన లోహాలు మరియు ఉచిత కానుకలు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్పీ వెంట కేడీపేట ఎస్సై ఉపేంద్ర, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ఓటర్లను ఆకట్టుకుంటున్న ధర్మశ్రీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా చోడవరం పెద్ద బజారులో నిర్వహించిన ప్రచారంలో నూడిల్స్ షాపు నిర్వహిస్తున్న యజమానీ వద్దకు వెళ్లి వ్యాపార తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వెలమ వీధిలో చిన్న పలహారసాల నిర్వహిస్తున్న మహిళ వద్దకు కూడా వెళ్లి కష్టసుఖాలు తెలుసుకుని కొద్దిసేపు అట్లు వేశారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి



చోడవరం, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మార్వో శ్రీకాంత్ కోరారు. గురువారం దిబ్బిడి గ్రామంలో స్థానిక జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులచే ఓటు హక్కు వినియోగం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలు పారదర్శంగా నిర్వహించడానికి సహకరించాలని కోరారు. ఎంపీడీవో, ఎస్ఐ, ఎంఈఓ, ఏవో, డిటి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పరిచయ యాత్రలో దూసుకుపోతున్న నాగోతి నాగమణి



పద్మనాభం, (విశాఖ సమాచారమ్): ప్రజా పరిచయ యాత్ర చేస్తున్న భీమిలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థైన నాగమణికి రోజు, రోజుకి ప్రజాదరణ పెరుగుతోందని చెప్పడం అతిశయోక్తి కాదు అంటున్నారు ప్రజలు. మాస్టర్ డిగ్రీ వరకు చదువుకున్న ఈమె భీమిలి నియోజకవర్గంలో పుట్టి పెరిగిన మహిళ. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకున్న ఆమె మొదట్లో ఒక్కరే ప్రజా పరిచయ యాత్రకు బయలుదేరారు. ఆమెకు నేడు వందల, వేల సంఖ్యలో ప్రజలు అభిమానులయ్యారు. ప్రజా పరిచయ యాత్రకు వెళ్లిన నాగమణికి ప్రజలు హృదయపూర్వకమైన స్వాగతం పలుకుతున్నారు. ఆ నియోజకవర్గంలో అతిరథ మహారథులు పోటీ చేస్తున్నప్పటికీ వెనుకంజ వేయకుండా మండుటెండల్లో ఎంతో దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఓటమి, గెలుపులనేది ప్రజల నిర్ణయమని తుది వరకు తన ప్రయత్నం తాను చేస్తూ ఎల్లప్పుడూ ప్రజాసేవలో అందరికంటే ముందుంటాననంటున్నారు. ప్రతిరోజు కొన్ని వార్డులు పర్యటిస్తూ వారందరి సంక్షేమం తెలుసుకుంటూ పరిష్కారానికి ముఖ్యపాత్ర పోషిస్తానని హామీ ఇస్తున్నారు. ఇచ్చిన మాట తప్పకుండా శక్తి విజయవంతురాలైన నాగమణికే ఉందని చెప్పుకోవచ్చు.

నాగోతి నాగమణి ఈ రోజు ప్రజా పరిచయ కార్యక్రమం లో భాగంగా భీమిలి నియోజకవర్గం అయినటువంటి మధురవాడలో గల పోతిన మల్లయ్య పాలెం, RH Colony, లక్ష్మి వాని పాలెం చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రజా పరిచయ కార్యక్రమంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఈ యాత్రను ముగించనున్నారు. వలస పక్షులను కాకుండా భీమిలి నియోజకవర్గ ముద్దుబిడ్డ, సస్వతంత్ర అభ్యర్థైన నాగోతి నాగమణికి ఒక్కసారి ప్రజలకు, నియోజకవర్గానికి ప్రత్యక్ష సేవ చేసే మహాభాగ్యాన్ని కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి "అభివృద్ధికి చిరునామా"గా మార్చి, అన్ని మౌలిక వసతులు కల్పించడమే కాకుండా అన్ని వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలు చేరవేయడంలో తన వంతు ముఖ్య పాత్ర పోషించడంలో తన వంతు కృషి చేస్తానని అందుకే ప్రజా దేవుళ్ళు అందరూ పార్టీలకతీతంగా ముందుకు వచ్చి తమ సంపూర్ణ మద్దతు నందించి తనను ఆశీర్వదించాలని ఆమె కోరారు.


## అంగరంగ వైభోగం శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఈ మేరకు గురువారం స్వాతి నక్షత్రాన్ని (సింహాద్రినాథుడి జన్మ నక్షత్రం) పురస్కరించుకొని వేలాది మంది భక్తులు యజ్ఞంలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా పూజాది కార్యక్రమాలు జరిపించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులంతా స్వర్ణ కవచ అలంకరణ లో ఉన్న సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. యజ్ఞం మహా పూర్ణాహుతిలో జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ దంపతులు పాల్గొని పూజలు జరిపారు. ఆలయ ఈవో సింగం శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, దినేష్ రాజు,సంపంగి శ్రీనివాస్ రావు తో పాటు అర్చక పరివారం, వేద పండితులు అధ్యాపకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని స్వామిని దర్శించి సేవించుకున్నారు.

ఇక ఒడిస్సాకు చెందిన దాసుడు మూడో తరం వారసుడు శ్రీమన్ సింహాద్రినాధుడిని దర్శించుకున్నారు.

# ఈ లక్షణాలు గుండె ఆగిపోవడానికి 24 గంటల ముందు కనిపిస్తాయి!



ఇటీవలి కాలంలో గుండెపోటు, గుండె ఆగిపోవడం వంటి కేసులను మనం ఎక్కువగా చూస్తున్నాం. కార్డియాక్ అరెస్ట్ అనేది ఒక వ్యక్తి యొక్క గుండె అకస్మాత్తుగా పనిచేయకుండా లేదా పల్స్ కొట్టుకోవడం ఆగిపోయే పరిస్థితి. ఈ పరిస్థితిలో, వెంటనే చికిత్స చేయకపోతే ఒక వ్యక్తి చనిపోయే అవకాశాలు ఎక్కువ.

గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ రెండూ ఒకటే అని ప్రజలు కొన్నిసార్లు అనుకుంటారు. అయితే గుండెపోటుకు, సెడన్‌గా గుండె ఆగిపోవడానికి చాలా తేడా ఉందని వైద్యులు చెబుతున్నారు. కార్డియాక్ అరెస్ట్ మరియు గుండెపోటు రెండు వేర్వేరు విషయాలు. ఇటీవల భారతదేశంలో హఠాత్తుగా గుండె ఆగిపోయే కేసులు పెరుగుతున్నాయి. కానీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, కార్డియాక్ అరెస్ట్ గురించి ప్రజలకు పెద్దగా తెలియకపోవడమే..

ఈ కార్డియాక్ అటాక్ లక్షణాలు పురుషులు మరియు స్త్రీలలో ఒకేలా ఉండవు. కార్డియాక్ అరెస్ట్‌తో బాధపడే కొంతమందిలో, లక్షణాలు 24 గంటలకు ముందు నుండే కనిపించడం ప్రారంభిస్తాయి. కార్డియాక్ అటాక్ వచ్చిన వెంటనే 5 నిమిషాల్లో కనుక చేయగలిగే చికిత్స గురించి అవగాహన లేకుండా ఆలస్యం చేయడం వల్ల వ్యక్తి ప్రాణానికి ప్రమాదం. ఆసుపత్రికి తరలించేలోపే రోగి మృతి చెందుతాడు. అటువంటి పరిస్థితిలో, గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య తేడాను తెలుసుకోవడం మరియు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లో కేవలం 5 నిమిషాల్లో రోగి జీవితాన్ని ఎలా రక్షించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య వ్యత్యాసం**

కరోనరీ ధమనులలో అడ్డంకులు ఏర్పడినప్పుడు గుండెపోటు వస్తుంది. అటువంటి స్థితిలో రక్తం గుండె కండరాలకు చేరదు. మన గుండె ఒక కండరం, కాబట్టి అది పనిచేయడానికి ఆక్సిజన్‌తో కూడిన రక్తం అవసరం.

కరోనరీ ధమనులలో అడ్డంకులు ఏర్పడితే, అది గుండెపోటుకు దారితీస్తుంది. కరోనరీ ధమనులను సకాలంలో తెరవడం వల్ల గుండెపోటు నుండి రోగిని రక్షించవచ్చు. దీని కోసం రోగికి 45 నిమిషాల సమయం ఉంటుంది. కానీ కార్డియాక్ అరెస్ట్‌లో, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోతుంది. కార్డియాక్ అరెస్ట్‌లో జీవించడానికి రోగికి 5 నిమిషాల సమయం ఉంటుంది. చాలా ఆలస్యం అయితే, డాక్టర్ కూడా రోగిని రక్షించలేరు.

**స్త్రీలు మరియు పురుషులలో ఇది భిన్నంగా ఉంటుంది**

కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు పురుషులు మరియు స్త్రీలలో భిన్నంగా ఉంటాయి. కార్డియాక్ అరెస్ట్ అనేది గుండెకు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిగా పరిగణించబడుతుంది, దీని కారణంగా చాలా మంది చికిత్స పొందేలోపు మరణిస్తారు. మహిళలు మరియు పురుషులు గుండె ఆగిపోవడానికి ఒక రోజు ముందు కొన్ని లక్షణాలను కలిగి ఉంటారు.

**కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు ఏమిటి?**

అకస్మాత్తుగా మూర్ఛపోతారు. 20-30 సెకన్ల పాటు స్పృహలోకి రాకపోవడాన్ని కార్డియాక్ అరెస్ట్ అంటారు. కార్డియాక్ అరెస్ట్‌లో హృదయ స్పందన రేటు 300-400 వరకు పెరుగుతుంది. రక్తపోటు వేగంగా పడిపోతుంది

**కార్డియాక్ అరెస్ట్ విషయంలో ముందుగా ఏమి చేయాలి?**

కార్డియాక్ అరెస్ట్ తర్వాత 5 నిమిషాలు కీలకం. ఎవరైనా గుండె ఆగిపోతే ముందుగా అంబులెన్స్‌కు కాల్ చేయండి. రోగికి వెంటనే CPR ఇవ్వాలి. మీరు CPRతో రోగి జీవితాన్ని కాపాడవచ్చు.

**CPR ఎలా ఇవ్వబడుతుంది?**

CPR ఇచ్చే ముందు, రోగి ఛాతీపై 30 వేగవంతమైన కుదింపులు చేయాలి. దీని కోసం మీ రెండు చేతులను పిడికిలిలా చేయండి. మరియు ఛాతీ మధ్యలో గట్టిగా కొట్టండి. ఒక వ్యక్తి ఎముకలు విరిగిపోయేంత వేగంగా కొట్టాలి. ఛాతీ మధ్యలో కొట్టడం కొనసాగించండి. ఛాతీని తాకినప్పుడు ఛాతీ 1 అంగుళం లోపలికి వెళుతుందని గమనించండి. 1 నిమిషంలో ఛాతీపై 100 సార్లు గట్టిగా నొక్కాలి. రోగి ఆసుపత్రికి చేరుకునే వరకు ఇది చేయాలి.

# కొబ్బరి నీళ్లలో ఈ గింజలు కలిపి చూడండి



ఇటీవలి కాలంలో అధిక బరువు పెను సమస్యగా మారిపోయింది. వివిధ రకాల ఆహారపు అలవాట్లు. జీవన విధానం సరిగ్గా లేకపోవడం, నిద్రలేమి, బిజీ లైఫ్‌స్టైల్ కారణంగా ఈ సమస్య తలెత్తుతోంది. అధిక బరువును వెంటనే నియంత్రింతచకపోతే సమస్యాత్మకం కావచ్చు.

స్థూలకాయం లేదా అధిక బరువు అనేది ఓ సాధారణ సమస్యగా మారిపోయింది. గంటల తరబడి కూర్చుని ఉండే ఉద్యోగాల కారణంగా శారీరక శ్రమ లేకపోవడం కూడా బరువు పెరగడానికి ప్రధాన కారణం. బరువు నియంత్రించేందుకు హెల్తీ ఫుడ్, హెల్తీ లైఫ్‌స్టైల్ అనేది చాలా అవసరం. ప్రత్యేకించి మార్నింగ్ డ్రింక్ ఎంపిక బాగుండాలి. ఉదయం తీసుకునే డ్రింక్ హెల్తీ అయయుంటే బరువు ఖచ్చితంగా తగ్గుతుంది.

ఈ నేపథ్యంలో అధిక బరువు నియంత్రించేందుకు ఆయుర్వేద వైద్యులు, న్యూట్రిషనిస్టులు బెస్ట్ హెల్తీ డ్రింక్ సూచిస్తున్నారు. రోజూ ఉదయం కొబ్బరి నీళ్లు తాగితే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయంటున్నారు. ఇందులో సబ్జా గింజలు కలిపితే మెరుగైన ఫలితాలుంటాయి. ఓ గ్లాసు కొబ్బరి నీళ్లలో కేవలం 46 కేలరీలే కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇంకా ఎలక్ట్రోలైట్స్ విటమిన్ సి, పొటాషియం వంటి కీలకమైన పోషకాలు లభిస్తాయి. శరీరాన్ని హైడ్రేట్‌గా హెల్తీగా ఉంచుతాయి.

కొబ్బరి నీళ్లలో ల్యారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఓ రకమైన ఫ్యాటీ యాసిడ్. మెటబోలిజంను అద్భుతంగా వేగవంతం చేస్తుంది. మెటబోలిజం వేగవంతమైతే శరీరంలోని కేలరీలు త్వరగా బర్న్ అవుతాయి. ఫలితంగా బరువు తగ్గుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం కారణంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. ఫలితంగా గుండె సంబంధిత వ్యాధులు ముప్పు కూడా తగ్గుతుంది.

కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి శరీరానికి నష్టం చేకూరుస్తాయి. వివిధ రకాల వ్యాధులకు కారణమౌతాయి. కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదం చేస్తాయి. ఇమ్యూనిటీని అద్భుతంగా పెంచుతాయి.

కొబ్బరి నీళ్లు రోజూ తాగడం వల్ల ఇందులో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ అనేది జీర్ణక్రియను వేగవంతం చేయడం వల్ల మలబద్ధకం సమస్య ఉండదు.

# జుట్టు పొడవుగా మరియు ఒత్తుగా పెరగడానికి సహాయపడే ఆహారాలు



ప్రస్తుతం ఎక్కువ మందిని వేదిస్తున్న సమస్య జుట్టు సమస్యలు. వాటిలో ముఖ్యంగా జుట్టు రాలడం లేదా ఆరోగ్యంగా జుట్టు పెరగకపోవడం. ఈ రెండూ సమస్యలను చాలా మంది ఎదుర్కొంటున్నారు. జుట్టు ఆరోగ్యంగా పెరగాలంటే అందుకు తగిన పోషణను అందివ్వాలి. జుట్టు గురించి తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల జుట్టు రాలడం మరియు జుట్టు పల్చగా మారడం వంటి సవాళ్లను ఎదుర్కోవల్సి వస్తుంది.ఇక కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మీ పరిస్థితి చేయి దాటినప్పుడు తప్పనిసరిగా డెర్మటాలజిస్టులను కలవాలి.

అదృష్టవశాత్తు, మన వంటగదిలోనే కొన్ని హెూం రెమెడీస్ ఉన్నాయి. ఇవి జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి అవసరమయ్యే బలాన్ని అందివ్వడంతో పాటు జుట్టును ప్రకాశవంతంగా మార్చుతాయి. అందుకు మన వంటగదిలో ఉండే కూరలు బాగా సహాయపడుతాయి. ఇవి మనం నిత్యం మన వంటల్లో ఉపయోగించేవి కాబట్టి, అదనంగా బ్యూటీ ఉత్పత్తుల కోసం డబ్బు ఖర్చుచేయాల్సిన అవసరం లేదు.

పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల జుట్టు పెరుగుతుంది మరియు జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది. సహజంగా లభించే కొన్ని ఆహారాలు జుట్టు మూలాలకు అద్భుతమైన పోషకాలను అందించడమే కాకుండా, చుండ్రు, తెల్ల జుట్టు, జుట్టు రాలడం మొదలైన వాటిని తొలగించడం ద్వారా జుట్టు పెరుగుదలకు సహాయ పడతాయి.

**గుడ్లు:** గుడ్లలో ప్రోటీన్ మరియు బయోటిన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టుకు ఆరోగ్యకరమైన పోషకాలు.

**కారెట్:** కుంకుమపువ్వు రంగులో ఉండే క్యారెట్లు కళ్లకే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. ఇందులోని విటమిన్ ఎ కంటెంట్ జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**స్వీట్ పొటాటో:** స్వీట్ పొటాటో బీటా కెరోటిన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలోకి ప్రవేశించినప్పుడు, ఇది విటమిన్ ఎగా మారుతుంది. విటమిన్ ఎ జుట్టు సమస్యను నయం చేస్తుంది.

**మొలకెత్తిన శెనగలు:** మొలకెత్తిన శెనగలు దాదాపు గుడ్లలో ఉన్నంత ప్రోటీన్ ఉంటుంది. ఇవి శరీర ఆరోగ్యాన్ని మరియు జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

**పాలకూర** : ఆకుకూరల్లో అత్యంత ఆరోగ్యకరమైనదిగా పేరొందిన పాలకూరలో ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు వెంట్రుకల పెరుగుదలకు తోడ్పడతాయి.

**బ్రౌన్ రైస్:** బ్రౌన్ రైస్ గంజిలో ప్రోటీన్లు, విటమిన్లు మరియు ఫైబర్ పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి.

# మీ పిల్లలకు రెండు సంవత్సరాలు దాటాయా?

## ఇలాంటి ఆహారాలు పెడిత ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారు



ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే అన్ని రకాలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలి. పెద్దలు కూడా ఆరోగ్య పరంగా కేర్ తీసుకోవాలి. ఎందుకంటే ఇప్పుడున్న రోజుల్లో ఇమ్యూనిటీ బాగా తక్కువగా ఉంది. తొందరగా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. శరీరంలో రోగ నిరోధక శక్తి బాగా ఉంటేనే వ్యాధులను ఎదుర్కొనే శక్తి మనకు లభిస్తుంది. పిల్లల విషయంలో కూడా అంతే. మీ పిల్లలు రెండు ఏళ్ల వయసు దాటినట్లైతే వారి పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. ఇమ్యూనిటీ ఎక్కువగా ఉన్న ఫుడ్ ని ఇవ్వాలి. ఈ వయసు పిల్లు సరిగ్గా ఆహారం తీసుకోరు. దీంతో తొందరగా వ్యాధుల బారిన అవకాశం ఉంది. కాబట్టి వారు తినే ఆహారంలోనే మంచి పోషకాలు ఉండే విధంగా చూసుకోవాలి. నిజంగా చెప్పాలంటే ఇది తల్లులకు పెద్ద టాస్కే. ఎందుకంటే పిల్లలు సరిగ్గా తినరు కాబట్టి. రోజంతా ఆడుతూ, అటూ ఇటూ తిరుగుతూనే ఉంటారు. కాబట్టి వారికి మరిన్న పోషకాలు అవసరం.

**పాల ఉత్పత్తులు ఎక్కువగా ఉన్న ఆహారం ఇవ్వాలి:** పిల్లలకు ముఖ్యంగా పాల ఉత్పత్తులు ఉన్న ఆహారం అందించాలి. పెరుగు, జున్ను, చీజ్, పాలు ఇవ్వాలి. పాలతో చేసిన స్వీట్లు అయినా ఇవ్వొచ్చు. కొంత మంది పిల్లలకు పాలు తాగరు. అలాంటి వారికి ఫ్రూట్స్ కలిపి జ్యూసల రూపంలో, మిల్క్ షేక్స్ రూపంలో అందించాలి. అయితే ఒక్కొక్కరి ఇలాంటివి కూడా పడవు. అలర్జీ, దురద వంటివి వస్తాయి. వాటిని గమనించి వెంటనే మానివేయాలి.

**ప్రోటీన్ ఫుడ్:** ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఫుడ్ అందించాలి. సీ ఫుడ్స్, బీన్స్, బఠానీలు, నట్స్, సోయా ఉత్పత్తులు, విత్తనాలు చేర్చాలి.

**కూరగాయలు, పండ్లు:** రెండు సంవత్సరాల వయసు వచ్చిన పిల్లలకు అన్ని రకాల కూరగాయలు, పండ్లు ఇవ్వొచ్చు. కనీసం ప్రతి రోజూ ఒక కప్పు కూరగాయలు, పండ్లు అయినా ఇవ్వాలి. మినరల్స్, విటమిన్స్ బాగా అందుతాయి. ఇవి తినడం వల్ల ఇమ్యూనిటీ మెరుగు పరుస్తాయి. దీని వల్ల పిల్లలు బలంగా ఉంటారు.

**తృణధాన్యాలు పెట్టాలి:** ఎదిగే పిల్లలకు కూడా రోజుకు తృణ ధాన్యాలను పెట్టాలి. దీని వల్ల ఫైబర్, మినరల్స్ అందుతాయి. రాగులు, సజ్జలు, ఓట్స్, జొన్నలు, కొర్రలు వారి ఆహారంగా ఇవ్వొచ్చు. దీంతో వాతావరణం మార్పుల వల్ల వచ్చే వాధ్యులు రాకుండా ఉంటాయి.

# ఎండు ద్రాక్ష తింటే 10 రోజుల్లో మీ శరీర బరువు తగ్గుతుంది



ఎండు ద్రాక్షలను తినటం వలన ప్ర యోజనాలను పొం దుతారు. ఇ లా నా న బె ట్టి ం గ్ ఎండు ద్రాక్షని ఉదయాన్నే ఖాళీ క డు పు తో తినడం వల్ల పొట్ట మరియు నడుము చుట్టూ ఉండే కొవ్వు తగ్గుతుంది. వీటిలో ఉండే ఫ్రక్టోజ్ మరియు గ్లూకోజ్ నడువు చుట్టూ ఉండే కొవ్వు తగ్గించటంలో దోహద పడతాయి.

పెరుగుతున్న బరువు తగ్గించుకోవటం ఎవరికీ అంత సులభం కాదు. కానీ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు అధిక బరువును చాలా వరకు నియంత్రించవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. మీ అల్పాహారం ఆరోగ్యకరంగా లేకపోతే, శరీరంలో అనేక రకాల సమస్యలు తలెత్తుతాయి. ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్షను తింటే, బరువు తగ్గడం సులభం అవుతుందని తెలిపారు.


**నానబెట్టిన ఎండుద్రాక్ష వల్ల కలిగే లాభాలు:** రాత్రి సమయంలో ఒక కప్పు నీళ్లల్లో కొన్ని ఎండు ద్రాక్షలని నానబెట్టాలి. తరువాత రోజు ఉదయాన్నే నీళ్ళని వేరు చేసి నానిన ఎండుద్రాక్షలను తినాలి. ఈ విధంగా ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండు ద్రాక్షలను తినడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. శరీరంలో దీని ప్రభావం కొన్ని రోజుల్లోనే కనిపించడం ప్రారంభమవుతుంది.

**బరువు తగ్గిస్తుంది:** శరీర బరువు తగ్గించుకోవాలనుకునే వారు మరియు బరువు తగ్గించుకోటానికి ప్రయత్నించి విఫలం అయ్యే వారు నానా బెట్టిన

**మలబద్ధకం సమస్యలో తగ్గుదల:** పొట్టను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. శరీరంలో ఈ ప్రక్రియలో ఏదైనా సమస్య కలిగితే దాని వల్ల ఎన్నో సమస్యలను ఎదురుకోవాల్సి వస్తుంది. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండు ద్రాక్షని తినడం వల్ల శరీరానికి ఫైబర్ మరియు ఇతర పోషకాలు లభ్యంతో పాటు మలబద్ధకం సమస్య కూడా తగ్గిపోతుంది.

**అనీమియా** : ఎండుద్రాక్షలో ఐరన్ పరిమాణం పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఉండే రక్తానికి మరియు రక్త ప్రసరణకు ఎంతో ఉపయోగపడే పోషకం. రక్త హీనత సమస్యతో బాధపడే వారు ఉదయం అల్పాహారానికి ముందు కొన్ని నానబెట్టిన ఎండుద్రాక్షలను తినడం వలన అనీమియా వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

# ఈ నూనెతో పంటి నొప్పికి చెక్ పెట్టండి



ఒక మనిషికి పట్ట పగలే చుక్కలు చూపించే అనారోగ్య సమస్య ఏదైనా ఉందా అంటే అలాంటి సమస్యల జాబితాలో పంటి నొప్పి కూడా ముందుంటుంది. ఔను, పంటి నొప్పి బాధించడం మొదలుపెడితే ఇక ఏమీ తోచదు. చేసే పనిపై ధ్యాస ఉండదు. ఎంత ప్రయత్నించినా చేసే పనిలో ఏకాగ్రత కుదరనివ్వదు. దంతాల్లో పిప్పి కారణంగా కానీ లేదా ఇతర కారణాల వల్ల కానీ పంటి నొప్పితో బాధపడిన వారికి ఈ విషయం ఇట్టే అర్థమైపోతుంది. మరి ఒక వ్యక్తిని అంతలా వేధించే ఈ పంటి నొప్పి నుండి ఉపశమనం పొందేందుకు ఒక ఈజీ చిట్కా ఉంది అంటే నమ్ముతారా ? అది కూడా మీ వంటింట్లోనే పంటి నొప్పికి సరైన ఔషదం దాగి ఉంది.

ఎన్నో ఏళ్లుగా పంటి నొప్పికి లవంగం ఒక దివ్యమైన ఔషదంగా పనిచేస్తూ వస్తోంది. టూత్ పేస్ట్ తయారీలోనూ లవంగాలు ఉపయోగిస్తారు అంటే పంటి నొప్పి నుండి ఉపశమనానికే కాదు, దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ లవంగం ఎంత కీలక పాత్ర పోషిస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.


లవంగం నుండి తీసిన నూనెతో పంటి నొప్పికి చెక్ పెట్టొచ్చు. ఎందుకంటే లవంగం నూనెలో యుగెనాల్ అనే ఒక మూలకం ఉంటుంది. అంతేకాకుండా యాంటీబ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీఆక్సిడంట్ గుణాలు కూడా ఉంటాయి. ఇవి పంటి నొప్పిని తగ్గించేందుకు ఉపయోగపడతాయి. యుగెనాల్ అనేది సహజ సిద్ధమైన యాంటిసెప్టిక్ లాంటిది. ఇది మీ నోట్లో కానీ లేదా పిప్పి పళ్లలో కానీ ఉన్న క్రిములతో పోరాడుతుంది.

**ఎలా అప్లై చేయాలంటే**

లవంగం నూనెతో పంటి నొప్పి తగ్గించవచ్చు సరే కానీ ఇంతకీ ఈ లవంగం నూనెను ఎలా అప్లై చేయాలి అని కొంతమందికి సందేహం రావచ్చు. ఒక చిన్న పుల్ల లాంటి దానికి చివరన దూది చుట్టి ఆ దూదిని లవంగం నూనెలో ముంచి తీయాలి. ఆ దూదిని ఎక్కడైతే నొప్పిగా ఉందో ఆ పంటిపైన 5 నుండి 10 వరకు పెట్టాలి. అలా ప్రతీ 2 లేదా మూడు గంటలకు ఒకసారి లవంగం నూనెలో తీసిన దూదిని నొప్పిగా ఉన్న చోట పెట్టడం వల్ల లవంగం నూనెలోని యుగెనాల్ నొప్పికి కారణమైన క్రిములతో పోరాడి వాటిని నశింపజేస్తుంది. ఫలితంగా పంటి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఒకవేళ మీకు లవంగం నూనె అందుబాటులో లేకపోతే ఒక లవంగాన్ని తీసుకుని దానిని కొద్దిగా నమిలి ఆ రసాన్ని, అలాగే ఆ లవంగాన్ని కొద్దిసేపు నొప్పిగా ఉన్న చోట పెట్టినట్టయితే పంటి నొప్పి హుష్‌కాకి అవుతుంది.

# దీంతో చుండ్రు సమస్యను తీర్చి, జుట్టు పెరుగుతుంది



చాలా మంది ఎదుర్కొనే ప్రాబ్లమ్స్‌లో చుండ్రు సమస్య కూడా ఒకటి. ఈ చుండ్రు కారణంగా ముఖం కూడా పాడవుతుంది. ఫేస్ పై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. చుండ్రు కారణంగా తలపై దురద వస్తూ, జుట్టు ఆయిలీగా ఉంటూ ఉంటుంది. భుజంపై కూడా చుండ్రు పడటం తల దువ్వినప్పుడల్లా చుండ్రు రాలుతూ ఉంటుంది. దీంతో చాలా మంది ఇబ్బందిగా ఫీల్ అవుతూ ఉంటారు. ఇలా చాలా సమస్యలు ఎదుర్కొన వలసి వస్తుంది. జుట్టును సరిగ్గా పట్టించుకోక పోవడం వల్ల ఈ చుండ్రు ఏర్పడుతుంది. స్కాల్ఫ్ మీద డెడ్ స్కిన్ సెల్స్ బాగా పేరుకుపోతాయి. సరిగ్గా తల స్నానం చేయకపోతే అది అలానే ఉండిపోయి చుండ్రు ఏర్పడుతుంది. ఈ చుండ్రు అంత త్వరగా పోదు. దీన్ని దూరం చేసుకోవడానికి అనేక రకాల టిప్స్ పాటించినా ప్రయోజనం ఉండదు. ఇలా చుండ్రు సమస్యలతో బాధ పడేవారికి ఈ ప్యాక్ బాగా హెల్ప్ చేస్తుంది. ఇలాంటి వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

**హెయిర్ ప్యాక్ తయారీ విధానం:** ముందుగా ఓ గుప్పెడు మెంతులను రాత్రంతగా నీటిలో నాన బెట్టాలి. ఇలా నానిన ఈ మెంతుల్లో ఆలివ్ ఆయిల్, పెరుగు వేసి మెత్తని పేస్ట్ గా మిక్సీ పట్టాలి. ఈ పేస్ట్‌ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకోవాలి. ఆరిపోయాక గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే మంచి ఫలితం కనబడుతుంది. ఈ ప్యాక్ తో చుండ్రు సమస్యనే కాకుండా జుట్టు కూడా ఒత్తుగా పెరుగుతుంది. కాగా చుండ్రు సమస్య రాకుండా ఉండాలంటే కనీసం వారంలో రెండు సార్లైనా తల స్నానం చేస్తూ ఉండాలి. ఇలా చేస్తే స్కాల్ఫ్ పై ఉన్న డెడ్ స్కీన్ సెల్స్ పోతాయి.

**ఈ ప్యాక్ ప్రయోజనాలు:** చుండ్రును తగ్గించడంలో మెంతులు, పెరుగు బాగా పని చేస్తాయి. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఆలివ్ ఆయిల్ జుట్టు పెరిగేలా చేస్తుంది. హెయిర్ కి మాయిశ్చరైజ్ ను అందిస్తుంది. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల జుట్టు బాగా మెరుస్తుంది. దురద, ఎలర్జీస్ ఏమైనా ఉంటే పోతాయి. జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది. స్కాల్ఫ్ పై ఉన్న జిడ్డు పోతుంది.

## అనకాపల్లి వాకర్స్‌తో కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి రింగ్ రోడ్డు మార్కెట్ యార్డులో తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీల అనకాపల్లి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ వాకర్స్ క్లబ్ సభ్యులతో సమావేశమయ్యారు. వారి సమస్యలు తెలుసుకుని, మన ప్రభుత్వంలో అన్ని ఏర్పాటు చేసుకుందామని తెలియజేస్తూ, మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ సింబల్, సైకిల్ ఎక్కి కార్యకర్తల కోరిక మేరకు వారితో ఆనందాన్ని పంచుకున్నారు. వాకర్స్ అందరూ వాక్ విత్ కొణతాల రామకృష్ణ మన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎన్నికల గుర్తు గాజు గ్లాసు, మన ఎంపీ గుర్తు కమల అంటూ ప్రచారం చేస్తూ రామకృష్ణతో కలిసి వాక్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమెన్ పిసి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కార్యాలయంలో కె.వి.మురళీకృష్ణ ఉమెన్ పి.సి డి.దుర్గాభవాని కుటుంబానికి విడో ఫండ్ నుండి 50 వేల రూపాయలు చెక్కును అందజేశారు. నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ భవాని మరణించారు. వీరి తల్లి చందక రాధకు ఈ చెక్ ను జిల్లా ఎస్పీ అందజేశారు.

డి.దుర్గా భవానికు 9వ తరగతి చదువుతున్న నాగ శాంతి, 6వ తరగతి చదువుతున్న హేమంత్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తూ మృతి చెందిన దుర్గా భవాని కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. పిల్లలు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల్ని బాగా చదివించాలని, ధైర్యంగా ఉండాలని, పోలీసు శాఖ తరఫున సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, కార్యాలయ సిబ్బంది నిర్మల కుమారి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## అనకాపల్లి వైసీపీ ఎంపీ, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థులకు అభినందనల వెల్లువ



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా వైసీపీ ఎంపీ అభ్యర్థి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పిటిసి అనురాధకు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. తండ్రి కుమార్తెలకు అధిష్ఠానం సీట్లు కేటాయించడంపై జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో వైసిపి నాయకులు ముత్యాల నాయుడు స్వగ్రామం తారువ విచ్చేసి, పలువురు ఫోన్ల ద్వారా అభినందనలు తెలిపారు. దేవుని ఆశీస్సులు, ప్రజల తోడు, కార్యకర్తల సహకారంతో సీఎం జగన్ ఆశయ సాధన కోసం మరింత ఎక్కువ కృషి చేస్తామని ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తెలిపారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్టణం తూర్పు నియోజక వర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటున్నామని ఆ నియోజకవర్గ ఆర్.వో., జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం తన ఛాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, రాజకీయ పార్టీల నుంచి లేదా ప్రయివేటు వ్యక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ చర్యలు చేపడుతున్నామని వివరించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకుంటున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఆమోదిస్తామని రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా జేసీ చెప్పారు. తప్పులకు తావులేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల చర్యలను చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఆర్వోలను ఉద్దేశించి అన్నారు.

సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న నూకాంబిక ఆలయం సెట్టింగ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో శ్రీ నూకంబిక అమ్మవారి మాలధారణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూకాంబికా అమ్మవారి ఆలయ నమూనాతో ఏర్పాటు చేసిన అమ్మవారి ఆలయం సెట్టింగ్ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ప్రతి సంవత్సరం మాలధారణ సేవా సంఘం సభ్యులు వినూత్న రీతిలో అమ్మవారి సెట్టింగ్‌ను ఏర్పాటు చేసి 40 రోజులు అక్కడే దీక్ష కొనసాగించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ యాడాది అమ్మవారి ఆలయాన్ని రాతికట్టుతో పునర్నిర్మిస్తున్న సందర్భంగా అమ్మవారి దర్శనాలు బాలాలయంలో కొనసాగుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకున అమ్మవారి పూర్వపు ఆలయం నమూనాతో సినిమా సెట్టింగ్ రీతిలో అమ్మవారి ఆలయాన్ని



అచ్చుగుద్దినట్టు రూపొందించారు. స్థానిక కళాకారుల సహకారంతో ఈ ఆలయం సెట్టింగ్ రూపొందించినట్టు మాలధారణ సంఘ సభ్యులు తెలిపారు. ఈ సెట్టింగ్ నిర్మాణానికి సుమారు 5 లక్షల రూపాయలు వెచ్చించినట్టు ఆలయ గురుమాత పాలిమేర శ్రీను తెలిపారు. ప్రతి సంవత్సరం కొత్త అమావాస్య జాతర ముందు మాల ధారణ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున అమ్మవారి ఊరేగింపు జరుగుతున్నారు. అదేవిధంగా వచ్చేనెల 7వ తేదీన అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అమ్మవారి మాలధారణ సేవా సంఘ సభ్యులు ఏప్రిల్ 5వ తేదీన కనీ వినీ ఎరుగని రీతిలో అమ్మవారి ఊరేగింపు జరిపేందుకు సన్నహాలు చేస్తున్నట్లు శ్రీను తెలిపారు.

## 33వ వార్డులో వంశీకృష్ణకు బ్రహ్మరథం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగు దేశం, జనసేన, బీజేపీ, ఉమ్మడి అభ్యర్థి వంశీ కృష్ణ విశాఖ దక్షిణంలో 33 వార్డ్ నీలమ్మవేపచెట్టు నుండి ఎన్నికల ప్రచారం అట్టహాసంగ ప్రాంభించారు. 33వ వార్డులో అల్లిపురం వెంకటేశ్వరమెట్ట, నీలమ్మ వేపచెట్టు ఏరియాలలో గడపగడపకి ప్రచారం చేసారు. ఆ వార్డులలో ప్రజలు వంశీకృష్ణకి బ్రహ్మరథం పట్టారు, అడుగుడుగునా హారతులు పట్టారు. ఆ వార్డులో ప్రజలు వంశీకృష్ణని అకాండమైన మెజారిటీతో గెలిపిస్తామన్నారు. వంశీకృష్ణ ఆ వార్డులో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మన ప్రభుత్వం రాగానే మీ. సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు.

ఈ ఎన్నికల ప్రచారంలో 32వ వార్డు జనసేన కార్పొరేటర్ బీసెట్టి వసంత లక్ష్మి, జికె, సౌత్ కన్వీనర్ శివప్రసాద్ రెడ్డి, 33వార్డు అధ్యక్షులు ఆకుల రాజు 33 టీడీపీ వార్డు అధ్యక్షులు సూర్యనారాయణ, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి విల్లూరి తిరుమలదేవి, టీడీపీ రాష్ట్ర గవర సమజకవర్గ డైరెక్టర్ సరగడమ్ బాస్కర్, వాసు, బీజేపీ నగర వైస్ ప్రెసిడెంట్ రాంకుమార్ మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ, సీనియర్ నాయకులు, దక్షిణ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఆర్.ఓలు బాధ్యతగా వ్యవహరించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులది కీలకపాత్ర అని, అందువలన ప్రతి ఆర్.ఓ కూడా తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ బృందాలతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల వేళ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందులో ఆర్.ఓలకు ఎటువంటి సందేహం వద్దని, ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు, మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, గోడపత్రికలు, బ్యానర్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. జాతీయ రహదారి, ప్రధాన రహదారుల సమీపంలో ఇప్పటి వరకు ఉన్న హోర్డింగు లను సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఆర్.ఓల దృష్టికి వచ్చిన గోడలపై ఉన్న రాజకీయ పక్షాల స్టిక్కర్లు, గోడపత్రికలను తొలగించాలని అన్నారు. ఇంటిలోపల ఉన్న వాటిపై జోక్యం అవసరం లేదన్నారు. అలాగే ఇంటి పైకప్పులపై యజమానుల అనుమతితో ఒక చిన్న బ్యానరు, జెండాను ఉంచవచ్చని, అయితే దీనికి ఆర్.ఓ అనుమతి తప్పనిసరి అని తేల్చిచెప్పారు. వివిధ ప్రాంగణాల్లో ఉన్నటువంటి శిలాఫలకాలపై ఉన్న రాజకీయ



నాయకుల పేర్లు, ఫొటోలను తొలగించాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు నడుచుకోవాలని, ఈ విషయాన్ని విస్మరిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 10 మంది వాలంటీర్లపై కేసులు నమోదు చేసి విధుల నుండి తొలగించిన సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగిపై నిఘా ఉంచామని, ఈ విషయాన్ని ఉద్యోగులు గుర్తెరగాలని తెలిపారు. ఏ వ్యక్తి వద్ద వస్తురూపేణా రూ.10వేలకు మించి ఉండరాదని, రూ.20 వేలకు మించి డొనేషన్స్ స్వీకరించరాదని, రూ.50వేలకు మించి నగదు ఉండరాదని వివరించారు. వీటికి మించి ఉన్నవాటిని సీజ్ చేయడం జరుగుతుందని, తగు రుజువులు చూపితే వాటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉన్నందున సీజర్స్ కేసులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. కావున సీజర్స్ పై ఆర్.ఓలు, సంబంధిత బృందాలు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కువగా కేసులు నమోదుచేయాలన్నారు. డ్రగ్స్, మద్యం, నగదు, ఆభరణాలు, వస్త్రాలు, ఇతర వస్తుసామాగ్రి సీజర్స్ కిందకు వస్తాయని, వాటిని పరిశీలించి సీజ్ చేయాలన్నారు. ఇందులో ఎటువంటి ఆరోపణలకు తావివ్వరాదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సి-విజిల్ బాగా పనిచేస్తుందని, అయితే రాజకీయ పక్షాలు నిర్వహించే సభలు, ర్యాలీలు ఇతర కార్యక్రమాల నిర్వహణ కోసం సి-విజిల్ యాప్ నందు దరఖాస్తు చేసుకున్న 48గం.ల్లోగా అనుమతి మంజూరుచేయాల్సి ఉన్నప్పటికీ, దరఖాస్తు వచ్చిన తక్షణమే వాటిని పరిశీలించి అనుమతులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్.ఓలను ఆదేశించారు. అనుమతుల మంజూరులో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు, సమస్యలు లేకుండా పరిశీలించుకోవాలని సూచించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాన్ని మరింత బాగా చేయాలని అధికారులను కోరారు. గత ఎన్నికల్లో స్వీప్ కార్యక్రమంలో 65 శాతంగా రికార్డు నమోదైందని, ఈ ఎన్నికల్లో 75 శాతం నమోదు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందుకోసం ఆర్.ఓలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే జీవిఎంసి పరిధిలో సుమారు 500 వరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ప్రతి చలివేంద్రం వద్ద ఓటర్లను జాగృతిని చేసేలా బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా ఓటర్లలో కొంతమేర చైతన్యం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి పలు సంక్షేమ సంఘాలు, గేటెడ్ కమ్యూనిటీల్లో కూడా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ఓటర్లలో చైతన్యం కలుగు తుందని అన్నారు. జిల్లా పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉండేలా ఆర్.ఓలు పరిశీలించుకోవాలని, ఎక్కడైనా లోపాలున్నట్లు తమ దృష్టికి వస్తే వాటిని తక్షణమే సరిచేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, ర్యాంపులు, తాగునీరు తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు ఫారం -6 దరఖాస్తులను స్వీకరించ వచ్చని, మీ వద్ద ఇప్పటికే పెండింగు ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై జీవిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 8 రకాల పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయని, వాటిలో ఫారం -12, ఫారం-12డి ఉంటాయని చెప్పారు. ఫారాలను ఏ వర్గం వారు వినియోగించుకోవాలనే అంశాలపై అధికారులకు స్పష్టత ఇచ్చారు. వీటిపై దశల వారీగా సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ఎం.సి.సి జిల్లా నోడల్ అధికారి మరియు జీవిఎంసి కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కర రెడ్డి, శేష శైలజ, లక్ష్మారెడ్డి, అఖిల, మూర్తి, పోస్టల్ బ్యాలెట్ బృందాలు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళిలలో వింత పోకడలు

1. కేవలం ముఖ పరిచయం ఉన్న అందరిని వేల సంఖ్యలో పిలవడం (పిలిచిన వారికి ఎవరు వచ్చారో కూడా గమనించే తీరిక ఉండదు. హాజరు అయిన వారికి 6 నెలల తరువాత అసలు సదరు పెళ్లికి వెళ్ళమని కూడా గుర్తుండదు)

2. ప్రొద్దున పెళ్లి అయితే, స్నానం కూడా చెయ్యని, చెమట కంపుతో, అపరిశుభ్రంగా ఉన్న వ్యక్తులు, అర్థ రాత్రి వంట చేసి, దానికి విందు అని పేరు పెట్టి, ప్రొదున వడ్డించడం. రాత్రి పెళ్లి అయితే సీన్ రివర్స్ అంతే.

3. ఎంగేజ్మెంట్ పేరుతో పెళ్ళి అంత అర్భాటం చేయడం. (కాబోయే వధూవరులను పెళ్లి కాకుండానే, ఒక చోట కూర్చోపెట్టి, ఆహ్వానితులకు అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించమనడం).

4. పెళ్లి కాకుండానే ప్రీ వెడ్ ఫోటో షూట్ అని సినిమా లెవెల్లో వింత, సామాజిక స్పృహ లేని భంగిమల్లో కాబోయే పెళ్లి కొడుకు,పెళ్లి కూతురు photos కి pose. ఇంకా ఆ photos (కొన్ని intimateవి) కూడా పెళ్లి తంతులో భాగంగా పెద్ద TV screen పైన ప్రదర్శించడం. పనికిమాలిన మంగళ స్నానం పేరున అమ్మాయిని నడి బజారులో కూర్చోబెట్టి అందరి ముందు తల స్నానం చేయించడం ఏమిటి నీతిమాలిన సాంస్కృతి. ఈమధ్య చిన్నపిల్లలను సైతం వధూవరులుగా అలంకరించి నడి బజార్లో మంగళ స్నానాలు చేయించడం, స్టేజీల పైన కూర్చోబెట్టి ఆర్భాటాలు చేసి వారికి చిన్నప్పటి నుండే పెద్దరికం కట్టబెట్టడం చూస్తుంటే ఇది ఒక వింత ఆచారంగా భావించాల్సి వస్తుంది. దేశంలో ఎక్కడలేని ఈ వింత సంస్కృతి ఈమధ్య మన తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోతున్నది. దీన్ని రాబోవు తరాలు తగ్గించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

5. పెళ్లి కోసం లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన డెకరేషన్ 10 గంటల్లో, ఇంకో ఫంక్షన్ ఉంటే పీకి పారేయడం.

6. Photos Natural (candid)గా, తీయకుండా photographer కోసమే పెళ్లి చేసుకున్నట్టు, వాడు చెప్పిన వింత భంగిమల్లో pose ఇచ్చి ఫోటోల పరమార్థం లేకుండా పోయింది. (photographer bill కూడా లక్షల రూపాయలు)

7. పెళ్లి బట్టలకు కూడా లక్షల రూపాయలు ఖర్చు చేసి, జీవితంలో మళ్ళీ ఇంకో functionకి వాడకుండా, డబ్బు వృధా చేయడం.

8. భోజనాల పేరుతో, సమయంతో నిమిత్తం లేకుండా, అల్పాహారం, chat, 20 రకాల స్వీట్స్, 50 రకాల వంటకాలు, 10 రకాల fruits, 5 రకాల డిసెర్ట్స్ (ఇవన్నీ జీవితంలో ఎన్నడూ తిననట్టు, ఆహుతులు, అన్ని తినే ప్రయత్నం చేయడం ఒక వింత. భోజనం ఖర్చు కూడా లక్షల రూపాయలు)

9. పెళ్లి తంతు తరువాత కిలోమీటర్ క్యూలో నిలబడి, స్టేజి ఎక్కి, మొక్కుబడిగా అక్షింతలు, వధూవరుల నెత్తిన చల్లి, వాటిని బూట్లు తొడుకున్న కాళ్లతో తొక్కి, photos కి pose ఇవ్వడం (ఆ photos జీవితంలో ఎవరికి చూసే తీరిక కూడా ఉండదు), అనే ప్రక్రియ కూడా ఆక్షేపనీయం.

10. పెళ్లి జరిపించే పంతుళ్ళు మాటలను, శ్లోకాలను పట్టించుకోకుండా, కెమెరామాన్లు, వీడియో గ్రాఫర్ల భంగిమల కోసం జరుగుతున్న తంతు ఒక చిత్రాతి విచిత్రం.

11. DJ MUSIC అనే పేరుతో, చెవులు, మెదడు భరించలేని అత్యంత భయంకరమైన శబ్దంతో అర్థం పర్థం లేని సినిమా పాటలు.

12. కర్ణ కఠోరంగా పాడే orchestra బృందం (వీళ్లు కూడా భయంకరమైన సౌండ్ లెవెల్స్ maintain చేస్తారు).

13. ఇంకా mehendi అని, సంగీత్ అని, bachelor పార్టీ అని, పనికిమాలిన events.

14. మద్యంతో కూడిన విందైతే, హాజరు 110% (బంధు మిత్ర సపరివారంగా అనే ఆహ్వానాన్ని సీరియస్‌గా పాటిస్తారు).

15. ఒక పెగ్గు కెపాసిటీ వాడు 3 పెగ్గులు, 3 పెగ్గుల కెపాసిటీ వాడు 10 పెగ్గులు లాగేస్తారు.

16. తదనంతరం పెళ్ళికొడుకు ఇంటి వద్ద సత్యనారాయణ స్వామి వ్రతం అండ్ రిసెప్షన్ పూజ పవిత్రత మంట కలుపుతూ, మాంసాహార వంటలతో, మళ్ళీ పెళ్లి నాటి ప్రహసనం repeat.

17. ఇంకా హనీమూన్ అనే కార్యక్రమం కోసం ప్యాకేజీ టూర్స్. (ఇది కూడా లక్షల్లో).

18. ఇక గిఫ్ట్ పేరుతో వచ్చే పనికిమాలిన వస్తువులను ఏమి చేసుకోవాలో అర్థం కాదు.

19. అందుకని పగ తీర్చుకొనేందుకు రిటర్న్ గిఫ్ట్ పేరుతో ప్లాస్టిక్ డబ్బాలు, పచ్చడి సీసాలు వగైరా ఇవ్వడం.

పైన చెప్పినవన్నీ మధ్యతరగతి వారు, తాహతుకి మించి, ఈ మధ్య విపరీతంగా పాటిస్తు, అప్పుల పాలవుతున్నారు.

ఈ అనాలోచిత విధానాలు ఒకరిని చూసి మరొకరు అనుసరిస్తూ, ఎదుటివారి ఆడంబరాలను చూసి మేము సైతం అని అప్పులు చేసి బంధువర్గాలకు మొక్కుబడిగా ఫోన్చేసి మేము పిలిచాము అని చాటింపు చేసుకొని, ఇతర ముఖ్యమైన పనుల వల్ల ఫంక్షన్‌కి వెళ్ళని వారితో కక్షలు పెంచుకోవడం ఎక్కడి సంస్కృతి. అందుకే మన ఆడంబరాలకు ఇతరులను ఇబ్బంది పెట్టడం మానుకుందాం ముఖ్యమైన ఫంక్షన్లకు మాత్రమే బంధువులందరిని ఆహ్వానిద్దాం, చిన్న చిన్న ఫంక్షన్లను కుటుంబంలోనే చేసుకుందాం.

## అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి ముత్యాలు నాయుడుని కలిసిన ఎమ్మెల్యే



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మాడుగుల నియోజకవర్గం తారువ గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బుడి ముత్యాల నాయుడుని, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా నియమించిన సందర్భంగా వారి స్వగృహం నందు గురువారం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు, రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజులు కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. వీరితోపాటు పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పెందుర్తి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, వై.సి.పి నాయకులు వెన్నెల సింహాద్రి, రేగారావు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పెందుర్తి నియోజకవర్గ వై.సి.పి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ ప్రజలకు నేనెప్పుడూ సేవకుడినే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గంలో ఉన్నత స్థానం కల్పించిన నా ప్రజలకేప్పుడూ నేను సేవకుడి గానే ఉంటానని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 35 వార్డు అధ్యక్షుడు కనకారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు సార్వత్రిక ఎన్నికల ప్రచార యాత్ర కొనసాగింది. ప్రసాద్ గార్డెన్ నుంచి ప్రారంభమైన వాసుపల్లి ప్రచార యాత్రలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంత ఆప్యాయత చూపిస్తున్న దక్షిణ నియోజకవర్గ ప్రజలకు నేనెప్పుడూ సేవకుడి గానే ఉంటానని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో పేదలకు విద్యా వైద్యం కార్పొరేటర్ స్థాయిలో దొరుకుతుందన్నారు. జగనన్న రాష్ట్రానికి అందిస్తున్న సుపరిపాలన మరో 20 ఏళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని జోష్యం చెప్పారు. చంద్రబాబు నాయుడు మత్స్యకారులను ఎంతో కించపరిచాడని, టిడిపి ప్రభుత్వంలో బీసీలకు, ఎస్సీలకు మైనార్టీలకు అట్టడుగు ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళలకు పెద్దపేట వేస్తూ పేద ప్రజల ముంగిటకు రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రజలు ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గం నుండి మొట్టమొదటి గెలుపును అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా అందజేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు మహిళలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవంతి గెలుపు - భీమిలి అభివృద్ధి కి మలుపు అంటూ ఇంటింట ప్రచారం లో ఇల్లాపు




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో ఎన్నికలు ప్రచారంలో పాల్గొని తర్లువాడలో యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ వెంట నడిచారు ఇల్లాపు వెంకట్ జగన్. భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపుకోసం విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ తర్లువాడ - పాలవలస పంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ రోజు కూడా ఇంటింటా తిరిగి మహిళలకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ 5 ఏళ్ళలో కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా, ఎలాంటి వివక్ష చూపకుండా, పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు, పాలన గురించి వివరించి ఆయన మళ్ళీ వస్తేనే ఇటువంటి మరిన్ని మంచి సేవలు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, ఆయన వలనే పేదలకు బడుగు బలహీనుల వర్గాల వారికి మరింత న్యాయం జరుగుతుందని, ఆయన ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి మూడోసారి ముచ్చటగా యంయల్ఏగా అవంతిని గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.

## బి.ఎస్.లేఔట్‌లో ఎన్నికల కార్యాలయం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం బాలయ్యశాస్త్రి లేఅవుట్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు,ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి, రిబ్బను కట్ చేసి కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరివెంకట కుమారి, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, జిల్లా పార్టీ అద్యక్షులు కోలా గురువులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, నియోజకవర్గం పరిశీలకులు రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, జెసిఎస్ మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు విద్యాసామగ్రి అందజేసిన చెన్నా ప్రణాళిక




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** న్యాయ విభాగ విద్యార్థిని "చెన్నా ప్రణాళిక జన్మదినోత్సవం" సందర్భంగా చినవాల్తేర్, రెల్లివీధిలోని బాల్వాడి స్కూల్ కేంద్రంలోని విద్యార్థులకు విద్యా సామాగ్రి, పలకలు, బలపాలు, స్వీట్స్ అందించారు. ఈ సందర్భంగా చెన్నా ప్రణాళిక మాట్లాడుతూ విద్య అన్నది ఏంతో విశిష్టమైనదన్నారు. కుటుంబ ప్రగతికి, దేశ అభ్యున్నతికి విద్య ఏంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఒక్క బాల, బాలికలు తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. మన తల్లితండ్రులు మన నుంచి ఆస్తులు, డబ్బు, బంగారం ఎప్పుడూ కోరుకోరని, వారు కోరుకునేది కేవలం తమ బిడ్డల అభ్యున్నతి, సమాజంలో బిడ్డలకు మంచిపేరు ప్రతిష్టలు రావడం మాత్రమేనని తెలిపారు. కాబట్టి కన్నవారి రుణం తీర్చుకోవాలంటే మనకు బాగా ఆసక్తి ఉన్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి సమాజానికి మంచిచేస్తే చాలని, ఈ అభివృద్ధే మన తల్లితండ్రులకు, వారి కష్టానికి మనమిచ్చే అసలు సిసలైన గౌరవమని, వారి కోరికలు సంపూర్ణంగా తీర్చడమని ప్రణాళిక తెలిపారు. చిన్నతనంలో తాను కూడా ఇదే బాల్వాడీ స్కూల్లో ప్రప్రథమంగా పలకా బలపంతో చదువు నేర్చుకున్నానని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రతీ ఏటా తన పుట్టిన రోజు సందర్భంగా తన పాకెట్ మనీతో వివిధ రకాలుగా సేవా కార్యక్రమాలను చేస్తున్నానని తెలిపారు. తాను చదువుకుంటున్న న్యాయ విద్య కూడా ఇతరులకు సహాయపడాలనే అంశాన్ని స్పష్టంగా సూచిస్తోందని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో తాను విశిష్ట స్థానానికి ఎదిగి, ప్రజలకు తన సేవలను విద్య, న్యాయ, సామాజిక సేవా రంగాల్లో ఉచితంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బాల్వాడీ స్కూల్ టీచర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుకాపు సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా జేవీఆర్



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గములో గల రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామంలో తూర్పుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కరణం శ్రీహరి ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ యలమంచిలి మండల రూరల్ తూర్పుకాపు సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా యలమంచిలి మండలం, పద్మనాభరాజుపేట గ్రామానికి చెందిన జెర్రిపోతుల వెంకటరావు (జేవీఆర్)ను అలాగే ప్రధాన కార్యదర్శిగా బయ్యవరం గ్రామానికి చెందిన చంద్రగిరి నూకరాజు (నాని)ను నూతనంగా నియమించినట్టు ఆయన తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా నియామకమైన జేవీఆర్, నానీలకు తూర్పుకాపు సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బంగారుమెట్ట నానాజీ, జిల్లా కోర్ కమిటీ సభ్యుడు నక్కా శివశంకర్ సమక్షంలో ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుతూరు శ్రీను, రావి రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న కథా చిత్రం 'దెయ్యం చెప్పిన సాక్ష్యం'




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంఎంఎం క్రియేషన్స్ హైదరాబాద్ బేనర్ పై తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, బొజ్‌పూరి భాషల్లో నిర్మితమౌతున్న 'దెయ్యం చెప్పిన సాక్ష్యం' సినిమా యొక్క వివరాలు తెలియజేసేందుకు గురువారం డాబాగార్డెన్స్ వి.జే.ఎఫ్. ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం జరిగింది.

వినూత్న కథతో తీసిన సినిమా దెయ్యం చెప్పిన సాక్ష్యం అని హీరో, చిత్ర దర్శకుడు ప్రవీణ్ చక్రవర్తి పేర్కొన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ, మంచికి చెడుకి వున్న తేడా, రెండు కాలాల మధ్య జరిగిన కథాంశంతో సినిమా తీస్తున్నను అన్నారు. ఇది సంగీత ప్రధాన సినిమా. తాను పలు సినిమాల్లో డబ్బింగ్ చెప్పాను అని గుర్తు చేశారు. తెలుగు తమిళ భాషల్లో డబ్బింగ్ చెప్పానన్నారు. తాను మమ్ముట్టి, ప్రభుదేవా, అర్జున్ వంటి హీరోలకు డబ్బింగ్ చెప్పానని తెలిపారు. ప్రస్తుత తెలుగు సినిమాలు కొత్త కోణంలో వెళుతున్నాయి. నమ్మకానికి పవిత్ర ప్రేమకు మధ్య జరిగిన కథే ఈ సినిమా అన్నారు. ఉత్తర భారత్‌లో జరిగిన కథతో తీసే ఈ సినిమాలో ఇద్దరు కొత్త హీరోయిన్లు వున్నారు. దెయ్యం కోర్టులో చెప్పే సాక్ష్యం చుట్టూ వినోద భరితంగా సాగే కథ అని వివరించారు. తాను గతంలో కో - డైరెక్టర్‌గా పని చేశాను అని గుర్తు చేశారు.

నిర్మాత జగపతి రాజు మాట్లాడుతూ, మంచి చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలి అని కోరారు. తనకు సినిమాలతో యాభై ఏళ్లుగా అనుబంధం ఉందన్నారు. సిమ్లా, అరకు పరిసర ప్రాంతాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటుంది అని తెలిపారు.

నిర్మాత పీఎన్ తిలక్ మాట్లాడుతూ, ప్రవీణ్ విశాఖ నుంచి చెన్నై వెళ్ళారు అని గుర్తు చేశారు. తాను నిర్మించిన 'నా చెలియా' సినిమాకి ప్రవీణ్ సహకారం అందించారు అని గుర్తు చేశారు.

# సామాజిక న్యాయం కోసం సమాజ్ వాదీ పార్టీని గెలిపించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సామాజిక న్యాయం కోసం ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చాము అని సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. ఆయన గురువారం డాబా గార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ విశాఖ దక్షిణ టికెట్ హిజ్రా సూరాడ ఎల్లాజి కి ప్రకటించాము అన్నారు. పార్లమెంట్‌లో తమ పార్టీ ఎం.పి. డింపుల్ హిజ్రాలు, సంచార జాతుల ప్రజల కోసం తొలిసారిగా ప్రస్తావించారు అని గుర్తు చేశారు.

8 లక్షల ఎకరాలు మాత్రమే సాగు నీరు అందుతోంది. అయినా ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు ప్రజల సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ కోట జిప్సం బాక్సైట్ కోసం ప్రజలను రోడ్డున పడేశారు. విశాఖ లో 25 వేల కిలోల డ్రగ్స్ బయటపడింది. రాష్ట్రంలో ప్రజల ఆస్తులను ప్రభుత్వం బదలాయింపు చేస్తుంది. రీ సర్వేలో సమస్యలు పరిష్కారం కాలేదు. టీడీపీ, వైసీపీ హయాంలో కూడా గిరిజనుల భూములకు హక్కు కల్పించడం లేదు. మూడు రాజధానులు అంటున్నారు. ఉత్తరాంధ్రలో ఐదు ప్రాజెక్టులు పూర్తి చేస్తే 25 లక్షల ఎకరాలకి సాగు నీరు అందుతుంది అన్నారు. రాష్ట్రంలో ఇసుక, లిక్కర్, ల్యాండ్ మాఫియా ఆరు జోన్ల కింద దోపిడీ సాగుతోంది అన్నారు.

ఏ పి లో సెటిల్మెంట్‌లు ఎక్కువ అయ్యాయి. దేశంలో మైనారిటీల మీద బీజేపీ దాడులు చేస్తుంది. వచ్చే నెల నాలుగవ తేదీన పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తాము. సైకిల్ పంపు గుర్తు మీద ఓట్లు వేసి సమాజ్‌వాదీ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.

ఉత్తరాంధ్ర ఇంఛార్జి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, విశాఖ పార్లమెంట్ ఇంఛార్జి జాలాది విజయ మాట్లాడుతూ, ఏ పి లో తమ పార్టీ పోటీ చేస్తున్నాము అని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నిర్ణయం మేరకు ఏ పి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చాం అన్నారు. మతాలను రెచ్చగొట్టి మణిపూర్‌లో విద్వేషాలు చేసిన ప్రధాని మోడిని ఓడించాలి అని కోరారు. సామాజిక న్యాయం కోసం యుద్ధం చేస్తాం మహిళలు, యువత, మేధావులు, కవులు, కళాకారుల సాయంతో ముందుకు వెళతామని పేర్కొన్నారు.

ప్రధాన కార్యదర్శి కోనా గురవయ్య మాట్లాడుతూ, ఆంధ్రాలో ప్రజలకు అన్యాయం జరుగుతోంది అని ఆరోపించారు. ప్రశాంత విశాఖ డ్రగ్స్ పట్టణంగా మారుతోంది. డ్రగ్స్ రాకెట్ వెనుక ఉన్న పెద్దల పేర్లు బయట పెట్టాలి అని డిమాండ్ చేశారు.

మాధవ్ ఎమ్మెల్సీగా వున్నపుడు ఉద్యోగాల పేరిట కోట్లు వసూలు చేశారు అని ఆరోపించారు.

విశాఖ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి సూరాడ ఎల్లాజి మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ కూడా హిజ్రాలకు టికెట్ ఇచ్చే ఆలోచన రాలేదు. గతంలో తాను కార్పొరేటర్‌గా పోటీ చేశాను అని గుర్తు చేశారు. హిజ్రాలు ఉపాధి కోసం అవస్థలు పడుతున్నారు. దక్షిణంలో మస్త్యకారులు ఇబ్బందులు పడుతున్నారు అని వాపోయారు.

మీడియా సమావేశంలో సమాజ్ వాదీ పార్టీ యువ నేత కళ్యాణ్ యాదవ్ గాయత్రి పీఠం ప్రతినిధి లలితా మాత, అనకాపల్లి ఇంఛార్జి వెంకట్, శరత్, రాజు, ఓంకార్ , కోనా విజయ లక్ష్మి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉమ్మడి అభ్యర్థి కొణతాలను గెలిపించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ మోహన్ రెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్ విముక్తి కోసం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ విజయానికి స్థానిక కోట్ని వీధి, లక్ష్మీనారాయణ నగర్‌లో గురువారం 84 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాదంశెట్టి నీలబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. వైసిపి 5 సంవత్సరాలు కాలంలో పెంచిన ఇంటి పన్నులు, చెత్త పన్నులు, ఆర్టీసీ చార్జీలు, 9 సార్లు కరెంటు చార్జీలు నిత్యవసర వస్తువుల ధరలు విషయాలను ఓటర్లకు వివరిస్తూ 2024 ఎన్నికల్లో కూటమిని గెలిపిస్తే తెలుగుదేశం జనసేన మేనిఫెస్టోలో మహిళలకు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా తల్లికి వందనం స్కూల్ పిల్లలు ఎంతమంది చదువుకున్నా ప్రతి ఒక్కరికి 15000 రూపాయలు ఇస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతినెల 1500, 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ కుటుంబానికి 4,000 రూపాయలు ఇప్పుడు ఇస్తున్న 3000 పెన్షన్‌కి బదులుగా జూలై నుండి 4000 రూపాయలు ఇస్తామని చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ హామీలను ఓటర్లకు వివరిస్తున్నామని, మంచి స్పందన వస్తోందని నీల బాబు తెలిపారు. మూడు పార్టీల ఉమ్మడి గుర్తు గ్లాస్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అత్యధిక మెజార్టీతో రామకృష్ణను గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, కోట్ని రాంబాబు, కొణతాల కృష్ణ, కోట్ని ఈశ్వరరావు, ఇల్లపు శ్రీను, సబ్బవరపు సింహాచలం, షేక్ రియాజ్, జనసేన నాయకులు కోట్ని సూరిబాబు, దుడ్డు నాగేశ్వరరావు, కోట్ని హరి, ప్రసాదు రవి, కోట్ని నారాయణరావు, భీశెట్టి బాలాజీ, స్వాతి, కొణతాల చిన్న అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల వద్ద తనిఖీలను పరిశీలించిన కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టుల వద్ద పోలీసులు జరుపుతున్న తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లిఖార్జున స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని ఆనందపురం, అడవివరం ప్రాంతాల వద్ద గల చెక్ పోస్టులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో రాష్ట్ర, జిల్లా సరిహద్దులతో పాటు పలు ముఖ్య ప్రాంతాల్లో విస్తృత తనిఖీలను ఎంసిసి బృందాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం, అడవివరం ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 5 చెక్ పోస్టులలో గురువారం నుంచి స్టాటిక్ సర్వేలన్స్ టీములు తనిఖీలు నిర్వహిస్తాయని చెప్పారు. ఏసీపీలతో మాట్లాడి పలు సూచనలు చేసిన ఆయన సీజర్స్ మేనేజ్‌మెంట్ కింద చేపట్టిన అంశాలపై సమాచారాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ కొయ్య



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ పార్టీలు ఒకరిపై ఒకరు బూతులతో దుమ్మెత్తి పోసుకోవడమే తప్ప అభివృద్ధి, సంక్షేమం కోసం ఆలోచించే తత్త్వం లేదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ మండిపడ్డారు.గత పదేళ్ళుగా టీడీపీ, వైసీపీ పాలనలో ఏపీ ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు. రాష్ట్ర విభజన దగ్గరనుంచి రాష్ట్రానికి రాజధాని లేదని, పోలవరం సంగతి రెండు పార్టీలు మర్చిపోయాయని, స్టీల్ ప్లాంట్‌ను తాకట్టుపెట్టిన కేంద్రం లోని బీజేపీ కి వైసీపీ, టీడీపీ మద్దతు పలికాయని రామకృష్ణ మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో విశాఖలో డిక్లరేషన్ ప్రకటించారాన్నారు. పోలవరం నిర్మాణం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న కొయ్య అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ పార్టీల చేతుల్లో మోసపోయిన ప్రజలు ఆ రెండు పార్టీలను వారికి మద్దతుగా నిలుస్తున్న జనసేన, బీజేపీలను బంగాళాఖాతంలో కలపడం ఖాయమన్నారు.

## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన వైసీపీకి మద్దతు ఇవ్వండి : భరత్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 84వ వార్డు ఇన్‌చార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో గురువారం కొట్నీ వీధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అడుగడుగునా భరత్ కుమార్‌కు మహిళలు పూల వర్షంతో, అడుగడుగునా హారతులు ఇచ్చి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కోట్నీ వీధి ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలకు అందుబాటులో ఉండే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారని ఆయన తెలియజేశారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చారని. మహిళలకు మరెన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, అప్పికొండ రవిశంకర్, కోరుకొండ అప్పల సూరి, కోరుకొండ ముని స్వామి, గాడి మాధురి నాయుడు, సేనపతి సాయి, జైట్టి వాసు, మమ్మిడి లక్ష్మీపతి, బీ. ఈశ్వరరావు, కొణతాల సత్తిబాబు, కొట్నీ శ్రీనివాస్, పిల్లల శివ అప్పారావు, బాబు హరినాథ్, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'భరత నాట్యం'

## ఏప్రిల్ 5న విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పీఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ నిర్మించిన సినిమా లిభరతనాట్యంలి కి కేవీఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. లిసూర్యతేజ ఏలే, మీనాక్షి గోస్వామి ప్రధాన పాత్రల్లో నటించారులి చిత్ర ప్రమోషన్‌లో భాగంగా సినిమా టీమ్ యూనిట్ విశాఖలో సందడి చేసింది. ఈ మేరకు సిరిపురం వివాన హొటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.

నిర్మాత పాయల్ షరఫ్ మాట్లాడుతూ, 'భరత నాట్యం' థ్రిల్లర్, కామెడీ కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అని పేర్కొన్నారు.

హీరో సూర్యతేజ ఏలే మాట్లాడుతూ, ఇదే తొలి సినిమా అని తెలిపారు. దర్శకుడు దొరసాని వంటి సినిమా తరువాత ఇది క్రైమ్ కామెడీ ప్రయోగాత్మకంగా తీసిన సినిమా అన్నారు. ఈ చిత్ర ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది అన్నారు.

హీరోయిన్ మీనాక్షి గోస్వామి మాట్లాడుతూ, కామెడీ థ్రిల్లర్ సినిమా ఇది ఫ్యామిలీ డ్రామా యాక్షన్ మూవీ అని తెలిపారు.

దర్శకుడు కేవీఆర్ మహేంద్ర మాట్లాడుతూ, గతంలో తాను తీసిన దొరసాని సినిమాతో ఆనంద్ దేవర కొండ హీరోగా పరిచయం అయ్యారు అని గుర్తు చేశారు. విజయవాడ, విశాఖపట్నంలో ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తున్నాము అన్నారు. కళాశాలల్లో మంచి స్పందన వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. క్రైమ్ కామెడీ సినిమా ఇది. మొదటి సినిమా దొరసానితో పోలిస్తే ఇది విభిన్న కథా చిత్రం సినిమా అసిస్టెంట్ డైరెక్టర్ ఒక సమస్య అధిగమించే క్రమంలో జరిగిన సంఘటనలతో సినిమా ఉంటుంది. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో చిత్రీకరణ చేసాము అని పేర్కొన్నారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా బాగా వచ్చింది. వివేక్ సాగర్ సంగీతం అందించడం విశేషం అన్నారు. సినిమాలో సంగీత దర్శకుడు విశ్వ రూపం చూస్తారు అన్నారు. వేసవిలో పన్నీటి జల్లు మాదిరిగా ఉంటుంది. భరత నాట్యం చుట్టూ జరిగే ఈ చిత్రం షూటింగ్ హైదరబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగింది అని వివరించారు.

## బిజెపి పార్టీతో జత కట్టిన వైసిపి టిడిపి జనసేన పార్టీల వలన గిరిజనులకు ఒరిగింది ఏమీ లేదు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** లోతెరు పంచాయతీ ధనసనివలస, అదరి గ్రామమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ మరియు అరకువేలి నియోజకవర్గం ఇంచార్జి పాచిపెంట శాంతకుమారి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గిరిజన సాంప్రదాయబద్ధంగా శాంతకుమారికి ఘన స్వాగతం పలికారు. అనేక సమస్యలతో సతమతమవుతున్నాము, మా సమస్యలు పరిష్కరించాలంటూ పోరాటం చేయాలని ఆమెకు విన్నవించుకున్నారు. బిజెపి పార్టీతో జతకట్టిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీల వలన గిరిజనులకు ఒరిగేది ఏమీ లేదు, మీరు ఎవరు నమ్మవద్దు అంటూ ధనసనివలస గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఇల్లు పటాలు, అంగన్వాడీ సెంటర్, డ్రైనేజీ, సి.సి రోడ్లు, పోడు పట్టాలు, మంచి నీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సౌకర్యములు కల్పించలేదని, కేవలం పి.వి.టి.జి గ్రామామని చిన్న చూపు చూస్తున్నారు అని అవేదన చేందుతూ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తెలిపారు. శాంతకుమారి మాట్లాడుతూ ధనసనివలస గ్రామ సమస్యలు అన్నీ జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి మరియు సంబంధింత వివిధ శాఖ అధికారులతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరించే వరకు బాధ్యత తిసుకున్నాను అన్నారు. కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ ఎక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇందిరమ్మ అభయం పథకం ప్రతి పేద కుటుంబానికి, ఇంటి గృహిణికి ప్రతి నెల 5 వేల రూపాయలు ఎకౌంట్‌లో డబ్బులు వస్తుంది. గౌరవ శ్రీ రాహుల్ గాంధీ గారు 2024 సంవత్సరంలో ప్రధానమంత్రి చేపడితే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొదా పై తొలి సంతకం పెడతారు. గిరిజన హక్కులు చట్టలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివాసి కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్ తెలగంజి సోమెశ్వరావు, డుంబ్రిగుడ మండల ప్రధాన కార్యదర్శి తెడబరికి భీమారావు, అరకు వేలి మండల వైఎస్ ప్రెసిడెంట్ పాంగి గంగాధర్, మంగ ప్రదిప్ చైతన్య, గ్రామ సినియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కుంచా వారి శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహ ప్రతిష్ట





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ప్రసిద్ధి చెందిన శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహ ప్రతిష్ట మహొత్సవం ఘనంగా జరిగింది. గురువారం ఉదయం విరాళదాత, ప్రముఖ వ్యాపారవేత్త మా వూరి వెంకటరమణ పద్మావతి ఆర్థిక సహకారంతో తయారుచేసిన పంచలోహ విగ్రహంకి 108 కలశ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, హొమము నిర్వహించారు. అమ్మవారిని మాజీమంత్రి కొణతాల రామకృష్ణ, జిల్లా మాజీ టిడిపి అధ్యక్షులు దాడి రత్నాకర్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. ప్రముఖ బిల్డర్ కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద భారీ అన్న సమారాధని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎం.వీరభద్రరావు, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు. పాండ్రంకి సత్యారావు, కోరుకొండ సాంబశివరావు, కొమ్మోజి రామకృష్ణ, పాలూరి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, కుంచా వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియపై అవగాహన ఉండాలి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నామినేషన్ల ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, పోటీ చేసే అభ్యర్థులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఈ ఆర్ ఓ కె. మనోరమ సూచించారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి తాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్ల ప్రక్రియ, ప్రచారానికి తీసుకోవాల్సిన అనుమతులు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల్లో ఏం చేయాలి? ఏం చేయకూడదు? అన్న అంశాలపై పూర్తి స్పష్టత ఉండాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకూడదన్నారు. నామినేషన్ ప్రక్రియ గురించి అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. సంబంధిత ఆర్వో ముందుగానే చెక్ చేసుకోవాలని, ఏవైనా వివరాలు అవసరమైతే సమాచారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జనసేనకు పెరుగుతున్న గ్రాఫ్



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్‌గా పనిచేసిన సుందరపు విజయ్ కుమార్‌ను ప్రకటించినప్పటి నుంచి నియోజకవర్గములో నాలుగు మండలాలలో ఇతర పార్టీల నుంచి జనసేనలో వలసల పర్వం కొనసాగుతున్నదనే చెప్పవచ్చు. తాజాగా గురువారం రాంబిల్లి మండల మాజీ జడ్పిటిసి సభ్యులు బొద్దపు దాసు, రాజుకోడూరు గ్రామ అధికార పార్టీ సర్పంచ్ ముత్తా శంకర్రావు, వైస్ సర్పంచ్ కొరుపోలు దేవి మాణిక్యాలరావు, వార్డు మెంబర్లు లాలం తాతారావు, సూరిశెట్టి సత్యవతి, ముత్త అరుణకుమారి, వారితో పాటు మరో 50 మంది కార్యకర్తలతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బయలపూడి శ్రీరామదాసు, మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, నియోజకవర్గ నాయకులు లాలం చందు, ఉమ్మడి విశాఖ జిల్లా లీగల్ సెల్ నెంబర్ పాట్నూరి శివశంకర్, మండల ప్రధాన కార్యదర్శి చోడపల్లి ప్రసాద్, ఉరిటి నానాజీ, కసిరెడ్డి సర్వేశ్వరరావు, చోడపల్లి మంగరాజు, చోడపల్లి గంగరాజు, భూపతి అప్పలనాయుడు, ఎరుపల్లి నాగరాజు, ఎరుపల్లి సత్తిబాబు, గొర్లి నాని, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మతం అంటే

Hindus for Plurality and Equality

ఇవ్వాళ 'హిందూ' శబ్దాన్ని ఒక మతానికి ఉపయోగిస్తున్నారు. అయితే ఇది సర్వామోదితమైన నిర్వచనం కాదు.

నిజానికి 'మతం' అనే దానికి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న అర్థంలో చూస్తే, అసలు హిందూమతం మతం కాదు!

కొందరు చెప్తున్నట్టుగా ఒక జీవన విధానం కూడా కాదు, ఇది పలు జీవన విధానాల సహజీవన వ్యవస్థ, ఆదాన ప్రదానాల సమాహారం! అని హెచ్.పి.ఇ (5.10.2022న ఆవిర్భావ సదస్సులో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం) చెపుతోంది!

హిందువు అనే శబ్దం సహస్రాబ్దాలకి పూర్వం నుంచి ప్రధానంగా భౌగోళికమైన అర్థం లోనే ప్రయోగించబడింది.

'హిందూ' శబ్దానికి సింధు శబ్దమే మూలం. ఈ 'హిందూ' శబ్దాన్ని మొదట విదేశీయులే ఉపయోగించారు. సింధునదీ విస్తార పరీవాహక ప్రాంతాల్లోనూ, సింధునదిని దాటి ఉపఖండమంతటా ఉన్న జన బాహుళ్యాన్ని విదేశీయులు హిందువులుగా వ్యవహరించారు.

మతం యొక్క చెలామణిలో ఉన్న ఆధునిక నిర్వచనాల్ని అనుసరించి, 'హిందూ' మతం అనే దాన్ని ఒక మతంగా చెప్పలేము.

హిందువులు అందరూ అంగీకరించే ఒక గ్రంథం కానీ, ఒక దైవం కానీ, ఒక సూత్రం కానీ లేవు. హిందువు అని చెప్పడానికి సర్వామోదితమైన నిర్వచనం సైతం లేదు. హిందూ తాత్వికత ఏకోన్ముఖమైన ప్రతిపాదన కాదు' అనేది హెచ్.పి.ఇ అవగాహన! (ఆవిర్భావ తీర్మానం నుంచే)

మరి 'హిందూ' అనే నిర్వచన పరిధిలోకి ఎవరు వస్తారు?

'సాంఖ్యులు, అద్వైతులు, విశిష్టాద్వైతులు, ద్వైతులు, ద్వైతాద్వైతులు, వైదికులు, అవైదికులు, సగుణోపాసకులు, నిర్గుణోపాసకులు, విగ్రహారాధకులు, ఆస్తికులు, నాస్తికులు, అజ్ఞేయవాదులు, శైవులు, వైష్ణవులు, శాక్తేయులు, కాపాలికులు, తాంత్రికులు, అఘోరీలు, అజీవకులు, చార్వాకులు, ఏకేశ్వరోపాసకులూ, బహుదేవతారాధకులూ, ప్రకృతి ఆరాధకులూ ఇంకా ఎన్నెన్నో తాత్విక స్రవంతులకి చెందిన వారు హిందూ శబ్ద పరిధిలోకి వస్తారు' అని హెచ్.పి.ఇ భావిస్తోంది. (ఆవిర్భావ తీర్మానం నుంచే..)

'మరి 'హిందూ' శబ్దం భౌగోళిక మూలాల్నుంచే వచ్చిందైతే, మతం మతం యొక్క చెలామణిలో ఉన్న అధునిక నిర్వచనాల్ని అనుసరించి, 'హిందూ మతం అనే దాన్ని ఒక మతంగా చెప్పలేనట్లైతే హిందూమతం మతమే కాదని చెప్పాలా?

అవసరం లేదు. 'హిందూ' అనేది మతమే. అయితే చెలామణీలో ఉన్న అధునిక నిర్వచనాలకి అది పట్టుబడదు. తనదైన, బహుముఖమైన విశిష్టమైన లక్షణాలు, విధానాలూ ఉన్నది హిందూ మతం!

బహుళత్వం, కరుణ, పరిత్యాగం, సమానత్వం, వివేచన, హేతుత్వం, ధిక్కారం, ద్వేష రాహిత్యం, ఏకత్వ భావన వంటి ఎన్నెన్నో మహొన్నత ఆలోచనల, విలువల సమాహారం హిందూ యోచన!

సహిష్ణుత, శాంతియుత సహజీవనం హిందూ అచరణ!!!' అని హెచ్.పి.ఇ చెపుతోంది. (ఆవిర్భావ తీర్మానం నుంచే..)

'హిందూ తాత్వికతలోని అనేక అంశాలు ఆర్య, ద్రావిడ ఇంకా మరెన్నో ప్రాచీన స్రవంతులనుంచి వచ్చి చేరాయి.

ప్రాచీన భారతీయ తాత్విక స్రవంతులన్నింటినీ 'హిందూ' శబ్దంతో పిలవడం సముచితమే.

హిందువుల్ని బంధించే సూత్రం, నియమం ఏదీ లేదు కానీ, ప్రాచీన భారతీయ తాత్విక స్రవంతులన్నింటిలో.. సర్వ సామాన్యంగా కనిపించే విలువలు ఎన్నో ఉన్నాయి.

తనని తాను హిందువుగా చెప్పుకుంటూ, ప్రాచీన భారత యోచనా స్రవంతుల ఎడల గౌరవాన్ని కలిగి ఉంటూ, ఆ స్రవంతులకీ, అవి ప్రాతినిధ్యం వహించే విలువలకీ తనని తాను వారసుడిగా భావించే వ్యక్తిని హిందువు - అని చెప్పవచ్చు' అని హెచ్.పి.ఇ భావిస్తోంది.

# క్లియరెన్స్ సేల్‌కు విశేష స్పందన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లేపాక్షి ఎంపోరియంలో ఈ నెల 31 వరకు నిర్వహించే క్లియరెన్స్ సేల్‌కు అద్భుత స్పందన లభిస్తోందని లేపాక్షి (ప్రభుత్వ రంగ సంస్థ) విశాఖ నగర బ్రాంచి మేనేజర్ ఏ.కార్తిక్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 27న బుధవారం ప్రారంభమైన ఈ ఎగ్జిబిషన్ ఈనెల 31న ముగుస్తుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ ఎం.బాల సుబ్రహ్మణ్యం రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తయారీ దారులే నేరుగా తాము తయారు చేసిన హస్త కళా వస్తువులను ఈ ఎగ్జిబిషన్లో విక్రయిస్తారన్నారు. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, కలంకారి, వైట్వుడ్, ఏలూరు కార్పెట్లు, కొండపల్లి బొమ్మలు బంజారా -క్రోచెట్ లెస్, ఏటికొప్పాక బొమ్మలు, రోజ్ వుడ్ బొమ్మలు, వెల్వెట్ కార్పెట్స్, లెదర్ పప్పెట్రీ, వైట్ వుడ్ బర్డ్స్, లెదర్ లాంప్ షేడ్స్, బ్రాస్, కాపర్ వేర్, పేపర్ మెష్ ఐటమ్స్ ఎ.పి. వుడ్ కార్వింగ్స్, స్టోన్ కార్వింగ్, రుద్రాక్ష స్పటిక, చేనేత వస్త్రాలు, చీరలు, డ్రెస్ మెటీరియల్, నారాయణపేట చీరలు, కలంకారి, పోచంపల్లి, కాశ్మీరి షాల్స్ ఇంకా మరెన్నో అందుబాటులో ఉన్నాయన్నారు.

హస్తకళా వస్తువులు, చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కళాకారులకు చేయూత ఇవ్వాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

లేపాక్షి ఎంపోరి యంలో వస్తువులకు ఈ నెల 31 వరకు 10 నుంచి 40 శాతం వరకు డిస్కౌంట్ సదుపాయం ఉందన్నారు. నగర వాసులు, పర్యాటకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 30న రామనారాయణం దశమ వార్షికోత్సవ వేడుకలు





**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 30వ తేదీన దశమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. 30వ తేదీ ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ, ఆ తరువాత ప్రాతఃకాల అర్చన, సర్వ దేవతామూర్తుల అష్ట కలశ స్నపన, విశేష అర్చనలు ఉంటాయన్నారు. ఉదయం 10 గంటలకు నవగ్రహ హెూమం, వర్ష వర్ధన హెూమం, మధ్యాహ్నం ఒంటి గంటకు పూర్ణాహుతి ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటలకు సీతాకోదండ రామస్వామికి, శ్రీదేవి, భూదేవి సమేత వైకుంఠ నారాయణునికి ఏక కాలంలో వైఖానస ఆగమానుసారంగా కళ్యాణోత్సవం నిర్వహించు చున్నామని, భక్తులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం దేవాలయంలో ఆలయ అర్చకులు చాణక్య, తదితరులు ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు.

# పిఓగా విధి నిర్వహణ గొప్ప అవకాశం



**విజయనగరం:** ఎన్నికల్లో పిఓల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. పిఓగా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు కూడా దొర్లకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజాం, చీపురు పల్లిలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు అయా నియోజకవర్గ కేంద్రాల్లో గురువారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు.

ఈ శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్‌లో పివోదే పూర్తి అధికరమని చెప్పారు. అందరి విధులపైనా పిఓలకు అవగాహన ఉండాలని సూచించారు. రీ పోలింగ్‌కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితిలోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. పీఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను, అభిమానాన్ని ఎక్కడా ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని 360 సున్నిత పోలింగ్ కేంద్రాల్లో మరింత అప్రమత్తంగా విధులను నిర్వహించాలన్నారు. ప్రతిచోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందు రోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. అందరికీ మొత్తం మూడు విడతల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పిఓ లు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్‌లను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని కలెక్టర్ కోరారు.

కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, అర్వోలు జోసెఫ్, బి.శాంతి, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరంభం అదిరి, అభిమానం ఉప్పొంగింది



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎన్నికల ప్రచారాన్ని గురువారం ఉదయం గాజువాకలో ప్రారంభించారు. గుడివాడ కుటుంబంతో మూడు తరాల బంధం ఈ ప్రాంతానికి ఉంది. దాదాపు 20 సంవత్సరాల తర్వాత గుడివాడ కుటుంబీకులు ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దిగడంతో వారిలో ఆనందం ఉప్పొంగింది. ఈ ప్రాంతంలోని పాతతరం నాయకులు, ఈ తరం వైసిపి అభిమానులు అమర్నాథ్ గాజువాకలో అడుగు పెట్టగానే ఆయనకు ఘన స్వాగతం పలికారు. గుడివాడ అభిమానులు, వైసిపి కార్యకర్తలు, అమర్నాథ్‌కు, జగన్మోహన్ రెడ్డికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జేజేలతో గాజువాక ప్రతిధ్వనించడంతో అమర్నాథ్ ఎన్నికల ప్రచార ఆరంభం అదిరింది. మహిళలు మంత్రి అమర్నాథ్‌కు వీర తిలకాలు దిద్దారు. పార్టీ జెండాలు పట్టుకుని వైయస్ ఆర్సిపి యువసేన కదం తొక్కింది. పెద్ద ఎత్తున జగనన్న సైన్యం వెంట రాగా అమర్నాథ్ గాజువాక 65వ వార్డులో ముందుగా సత్తెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. భానోజి కాలనీ, భానోజీ తోట, వాంబే కాలనీ, సంజీవగిరి కాలనీ, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. అమర్నాథ్ గడపగడపకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పాంప్లెట్లను అందజేసి ఎన్నికలలో తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే పలు దుకాణాల వద్ద ఆగి, దుకాణ యజమానులతో కాసేపు ముచ్చటించారు. వృద్ధులు అమర్నాథ్ వద్దకు వచ్చి ఆశీస్సులు అందజేశారు. తామంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రజలను పలకరించినప్పుడు వారి కళ్ళలో ఆనందం కనిపించిందని అన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో గాజువాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి 500 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని 25 వేల కుటుంబాలకు సొంత ఇళ్లు మంజూరు చేశారని చెప్పారు. అంతేకాకుండా గాజువాక హౌస్ కమిటీ సమస్యను ఆయన పరిష్కరించారని చెప్పారు. తనను గెలిపిస్తే గాజువాకను విశాఖ పట్నంకు దీటుగా అభివృద్ధి చేస్తానని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలను పొందుతున్న ప్రతి ఒక్కరు వైఎస్ఆర్సిపికి ఓటు వేయాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో వైసిపి ఘన విజయం సాధించటం ఖాయమని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపారని చెప్పారు. ప్రతి గడపను తట్టి సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనా పరమైన సేవలను చేరువ చేశారని. ప్రస్తుతం ఉన్న పథకాలన్నీ కొనసాగాలన్నా, పేదలకు సొంతింటి కల నెరవేరాలన్నా మళ్లీ ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉండాలని అందుకు ప్రజల ఆశీస్సులు కావాలని కోరారు. ఈసారి ఎన్నికల్లో విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని, గాజువాక ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే గాజువాక నియోజక వర్గంలో దీర్ఘకాలిక సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా అని వాటిని పరిష్కరించేందుకు ముందుంటానని మంచి అమర్నాథ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు, మహమ్మద్ ఇమ్రాన్, మద్దాల అప్పారావు, మద్ది శంకర్ రెడ్డి, దొడ్డి రమణ, లోకనాథం, నగిశెట్టి శ్రీను, ఇరోతి గణేశ్, మంగు నాయుడు, రెడ్డి జగన్నాథం, పూర్ణానంద శర్మ,పల్లా చినతల్లి, మంత్రి మంజుల, పెంద్ర రాజు, గొల్లపల్లి రాంబాబు, ఆర్మీ సతీష్, రాంబాబు, ఎల్వీ రమణ, విఘ్నేష్, బొత్స వాసు, గౌస్, షౌకత్ ఆలీ, పెంటయ్య రెడ్డి, దేవి, పుష్ప, కార్పొరేటర్ రాజాన రామారావు, ప్రభాకర్, ప్రమీల నరసింహ మూర్తి, 72 వార్డ్ యూత్ అధ్యక్షులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.


రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం

మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా




లింగసముద్రం మండలం , మొగలిచెర్ల గ్రామము లో సిద్ధిపొందిన అవధూత

శ్రీదత్తాత్రేయస్వామి వారి మాలధారణ

( మండలదీక్ష )

2024 ఏప్రిల్ నెల 1,2,3 తేదిలలో మండల దీక్ష మరియు అర్థ మండల దీక్ష 2024 ఏప్రిల్ నెల 21 , 22 తేదిలలో శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము వద్ద ఇవ్వబడును.

భక్తులెల్లరు శ్రీ దత్తాత్రేయ స్వామి మండల దీక్ష తీసుకొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

కలశ మహోత్సవం మే నెల 18 వతేది శనివారం జరుగును. మే నెల 19 ఆదివారం రాత్రి కి శ్రీదత్తాత్రేయ స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా దత్తదీక్ష స్వాములచే పండరిభజన అగ్ని గుండ ప్రవేశం మరియు దీక్ష విరమణ జరుగును.

గమనిక : మండలదీక్ష తీసుకొను భక్తులకు దీక్షమాలలు శ్రీదత్తాత్రేయ స్వామి వారి సమాధి వద్ద పూజచేసిన పిదప ఆ మాలలచే దీక్ష ఇవ్వబడును .

వివరములకు : వ్యవస్థాపక ధర్మకర్త , శ్రీదత్తాత్రేయ స్వామి మందిరము

99 08 97 36 99 99 48 74 28 65



నారాయణ్ సేవా సంస్థాన్
నర్ సేవా నారాయణ్ సేవ

యొక్క సంయుక్త ఆధ్వర్యంలో

డిసేబుల్డ్ స్క్రీనింగ్ - సెలక్షన్ మరియు ఆపరేషన్ కోసం నారాయణ్ లింబ్ (కృత్రిమ అవయవాలు) మరియు క్యాలిపర్ కొలత శిబిరం

తేది : 07-ఏప్రిల్ 2024, ఆదివారం ఉ | 10.00AM నుండి 4.00PM వరకు

స్థలం : విశ్వనాథ్ కన్వెన్షన్, కళావాణి ఆడిటోరియం, పోర్ట్ స్టేడియం, అక్కయ్య పాలెం, విశాఖపట్నం- (ఆంధ్ర ప్రదేశ్)



క్యాంపింగ్ సేవలు :

- క్లబ్ ఫుట్ మరియు సరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న వికలాంగులను డాక్టర్ పరీక్షించిన తర్వాత ఆపరేషన్ కోసం ఎంపిక చేస్తారు.
- శిబిరంలో జన్మత : వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు మరియు వికలాంగ సోదరులు, సోదరీమణులు, అర్హులైతే, ఆపరేషన్ కోసం ఉదయపూర్కు పంపబడుతారు.
- ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన, కాళ్ళు లేని వికలాంగులైన సోదరులు, శిబిరంలో కృత్రిమ అవయావలు కోసం కొలతలు తీసుకుంటారు.
- శిబిరంలో, వికలాంగ సోదరలు మరియు సోదరీమణులు తమ ఆధార్ కార్డ్ ఫొటోకాపీ మరియు 2 ఫొటోలు, వికలాంగలుల సదరం సర్టిఫికెట్ తీసుకురావాలి.

దరఖాస్తుదారుల

కైలాష్ 'మానవ్'
వ్యవస్థాపకుడు & ఛైర్మన్
నారాయణ్ సేవా సంస్థాన్

ప్రశాంత్ అగర్వాల్
అధ్యక్షుడు
నారాయణ్ సేవా సంస్థాన్

రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించించ వలసిన నెంబర్స్ 040-24743188, 9573938038

www.narayanseva.org | info@narayanseva.org | +91 294 662 2222 | +91 7023509999

ఈ శిబిరంలో, అధిక సంఖ్యలో దివ్యంగా సోదరులు మరియు సోదరీమణులందరూ పాల్గొని శిబిరం యొక్క ప్రయోజనాలను పొందగలరు.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676